RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 22 పేజీలు: 08 ఆదివారం 06 జూలై 2025


## నేటి నుంచి వన మహోత్సవం..



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వనమహోత్సవం నేటి నుంచి మొదలు కానున్నది. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ లో అధికారికంగా ప్రారంభించనున్నారు.వనమహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర డిపార్టుమెంట్ల (శాఖల) ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమైయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# రోజుకు 10 గంటలు పని ..

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. ఇకపై రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతులు ఇచ్చింది.మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వారంలో పని వేళలు 48 గంటలు మించకూడదని స్పష్టం చేసింది.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని వాణిజ్య కేంద్రాల్లో ఇకపై రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వారంలో పని వేళలు 48 గంటలు మించకూడదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## రేషన్ కార్డుల రద్దుకు కుట్ర



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. రేషన్ కార్డుల రద్దుకు కాంగ్రెస్ సర్కారు కుట్ర చేస్తోందని ఆసక్తికర ట్వీట్ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో జూన్‌లో మూడు నెలల రేషన్ పంపిణీ జరిగిందని తెలిపారు.అనివార్య కారణాలతో రేషన్ తీసుకోని 7.24 లక్షల కుటుంబాలు అని పేర్కొన్నారు. రేషన్ తీసుకోకపోవడాన్ని సాకుగా చూపుతూ ఏడు లక్షలకు పైగా కుటుంబాల రేషన్ కార్డులను తొలగించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉందని ఆరోపించారు.

## జడ్జీలకు హైకోర్టు సంచలన ఆదేశాలు

ప్రజా గొంతుక డెస్క్ జడ్జీలకు ఏపీ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. సోషల్ మీడియా పోస్టుల కేసుల్లో సుప్రీం నిర్దేశించిన సూత్రాలు పాటించడం లేదని చెప్పింది.ఆర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ తీర్పును అనుసరించాలని హైకోర్టు సూచించింది. ప్రాథమిక విచారణ లేకుండా ప్రసంగాలు, రచనలు, కళాత్మక వ్యక్తీకరణ పై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయవద్దని ఆదేశించింది. రిమాండ్‌కు ఆదేశించే ముందు పోలీసులు చట్టాన్ని పాటించారా.. లేదా... మెజిస్ట్రేట్‌లు కచ్చితంగా సర్క్యులర్ అమలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలోని జడ్జీలందరికీ హైకోర్టు రిజిస్ట్రార్ సర్క్యులర్ జారీ చేసింది.




# నేను చర్చకు సిద్ధం

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్




ప్రజా గొంతుక డెస్క్ మాట మీద నిలబడే వ్యక్తివే అయితే.. చర్చిద్దాం రా' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రతి సవాల్ విసిరారు. 'ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చ పెడదాం.. మేము 10–15 మంది శాసనసభ్యులు, సీనియర్ నాయకులం వస్తం.. దూద్‌కా దూద్.. పానీకా పానీ తేల్చుదాం.. డెడ్‌లైన్.. 72 గంటలు విధిస్తున్న.. రండి' అని సవాల్ చేశారు. రేవంత్ సొంతూరు కొండారెడ్డిపల్లి, నీ నియోజకవర్గం కొడంగల్ లేదంటే కేసీఆర్ సొంతూరు చింతమడక, ఆయన నియోజకవర్గం గజ్వేల్ లేదంటే హైదరాబాద్ నడిబొడ్డున అంబేద్కర్ కాడా పెడుతవా? అసెంబ్లీలో పెడుతవా? చర్చకు రెడీగా ఉన్నం.. ఊరు నీ ఇష్టం..ప్లేసు నీ ఇష్టం..డేట్ నీ ఇష్టం..అంతా నీ ఇష్టం' అని కేటీఆర్ సూచించారు.

## దేశంలో పేదలు పెరిగిపోతున్నారు




ప్రజా గొంతుక డెస్క్ దేశంలో పేదల సంఖ్య పెరుగుతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. సంపదంతా కొంతమంది సంపన్నుల చేతుల్లో పోగుపడుతోందన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 06 జూలై 2025

# మంచి మనసున్న ఆత్మీయ సోదరి..బుడిగబోయిన నాగమణి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:




జూలై:05నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ వాస్తవ్యులు మంచి మనసున్న ఆత్మీయ సోదరి.. బుడిగబోయిన నాగమణి.తన యొక్క కుమారుడు."చి" శివ " పుట్టిన రోజు సందర్భంగా.. అక్షర కిరణం ఆశ్రమం.లోని పిల్లలకు అన్నదానం చేశారు..అక్షర కిరణం తరపున శివకు జన్మదిన శు భాకాంక్షలు

# ఎమ్మెల్యే రాజాసింగ్ ని కలిసిన అశోక్ సాదుల.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 05:



తెలంగాణ రాష్ట్ర గోషామహల్ నియోజకవర్గ బీజేపీ శాసనసభ్యులు హిందూ టైగర్ రాజాసింగ్ ని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని శివంపేట మండల కేంద్ర భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల కలవడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల రాజాసింగ్ తో మాట్లాడుతూ మీరు భారతీయ జనతాపార్టీ లోనే కొనసాగాలని ఆయనను కోరుకున్నారు.



# తూప్రాన్ డీఎస్పీని కలిసిన శివంపేట మండల కాంగ్రెస్ నాయకులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 05:

మెదక్ జిల్లా.తూప్రాన్ డీఎస్పీగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన నరేందర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన పాక్స్ శివంపేట మండల చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ పులిమామిడి నవీన్ గుప్తా, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాలరెడ్డి, సుధీర్ రెడ్డి, వారాల గణేష్, ఇసుగారి అరుణ్ కుమార్

# అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు

– 2012 లో మొదటి అంతర్జాతీయ సహకార సంవత్సరం నిర్వహించడం జరిగినది
జూలై 5 /ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:







హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ సహకార వేడుకలు 2025 పురస్కరించుకొని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచి ధర్మసాగర్ ఆవరణలో 05.07.2025 శనివారం ఉదయం 10.30 నిమిషాలకు బ్రాంచి అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలు జరుపు కోవడం జరిగినది ప్రతి సంవత్సరం సహకార సంస్థలపై అవగాహన పెంచడం మరియు ఉద్యమం యొక్క విజయాలు సంఘీభావం ఆర్థిక సామర్థ్యం సమానత్వం ప్రపంచ శాంతి యొక్క ఆదర్శాలను ప్రోత్సహించడం దీని యొక్క లక్ష్యం సహకార సంస్థల పాత్రను వాటి ప్రయోజనాలను సామాజిక ప్రభావాన్ని విశ్వవ్యాప్తంగా తెలియజేయడం దీని యొక్క ఉద్దేశం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అసిస్టెంట్ మేనేజర్ సుష్మ రెడ్డీ. క్యాషియర్ శైలజ రెడ్డీ. సూపర్ వైజర్ జమ్ముల శ్రీనివాస్ రెడ్డీ. మేసింబర్ విశాల్. సెక్యూరిటీ సుధాకర్. పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులు పిఎసిఎస్ సెక్రటరీ మరియు సిబ్బంది కలసి మొక్కలు నాటడం జరిగింది పిఎసిఎస్ వైస్ చైర్మన్ యధా కుమారస్వామి. పిఎసిఎస్ పాలకవర్గం సభ్యులు బొడ్డు లెనిన్. పోలుమారి విజయ. మడికంటి రాజయ్య. జంగా వీరయ్య. మరియు పిఎసిఎస్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి.ఆవుల కుమారస్వామి. బొడ్డు ప్రభుదేవ్. కలకోటి మురళీకృష్ణ. పోలుమారి ప్రవీణ్ కుమార్. మామిడాల రాజేందర్ వివేక్. తదితరులు పాల్గొన్నారు......

# ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా నిత్యాన్నదానం తాత్కాలికంగా నిలిపివేత

అచ్చంపేట నుంచి ప్రత్యేక బస్సులు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నేడు శ్రీశైలం ఉత్తర ద్వారంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఒక్కరోజు పాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు దేవస్థానం అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీ, పండుగ సందర్భం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇక భక్తులకు, యాత్రికులకు సౌకర్యంగా ఉండేలా అచ్చంపేట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో కొండకింద నుంచి కొండపైకి ప్రత్యేక బస్సులు నడపబడనున్నట్లు కూడా అధికారులు తెలియజేశారు. ఈ విషయాన్ని దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యులు, ఈవో శ్రీ శ్రీనివాస్ రావు మీడియాకు వెల్లడించారు. భక్తులు ముందుగా ఈ సమాచారాన్ని గమనించి తగిన విధంగా తమ ప్రయాణాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# జులై 9 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

అఖిలపక్ష కార్మిక సంఘాలు ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

జూలై 9న జరుగు సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంధును విజయవంతం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట లోని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, బి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా నాయకులు గోనే యువరాజు, కొలుగురి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, ఏఐఎఫ్టీయూ (న్యూ) జిల్లా నాయకులు మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు బొల్లం ప్రసాద్, గాండ్ల రాములు, ఎడ్ల నాగులు, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించుకుందాం

మాదాసు వెంకన్న మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు
ప్రజా గొంతుక ప్రతినిధి ఖమ్మం



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ప్రతి మాదిగ పల్లెల్లో నూతన గ్రామ కమిటీల నిర్మాణం జెండా దిమ్మె లు లేని గ్రామాలలో నూతన జెండా దిమ్మె లను నిర్మించుకొని ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందాం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7.న జరుగు 31వ ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని మాదిగల పండుగల జరుపుకుందాంనేలకొండపల్లి మండలం లో ఉన్న ప్రతి మాదిగ కాలనీలో ఎంఆర్పిఎస్ జండా ఆవిష్కరణ చేసి పండగల నిర్వహించుకోవాలని 30 ఏళ్ళ అలుపెరగనిపోరాటంతో వర్గీకరణ సాధించి పెట్టిన పద్మశ్రీ మంద కృష్ణ మాది గారి పుట్టినరోజు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని ప్రతి సంవత్సరం జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం వర్గీకరణ జరగాలనే ఆశయంతో నిర్వహించుకున్నాం ఈనెల జులై 7న నిర్వహించుకునే ఆవిర్భావ దినోత్సవం వర్గీకరణ సాధించుకున్న ఆనందంతో విజయోత్సవ పండుగల జరుపుకోవాలని నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న తెలియజేశారు



# "తేజస్ గ్రాండ్ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ అండ్ కొంపల్లి రుచులు"ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ అంగడిపేట్ డీ–మార్ట్ వద్ద నిర్వాహకులు ఉదయశ్రీ, పద్మావతి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "తేజాస్ గ్రాండ్ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ " అండ్ "కొంపల్లి రుచులు" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... భోజన ప్రియులకు అద్వితీయ నూతన రుచులను అందజేస్తూ వినియోగదారులను ఆకట్టుకునే విధంగా "కొంపల్లి రుచులు అండ్ తేజస్ గ్రాండ్ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్" పేరుగడించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కమలాకర్, వీరయ్య చౌదరి, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యేసు, నదీమ్ రాయ్, బాల మల్లేష్, చిన్నా చౌదరి, సాయిబాబా, జునైద్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు.

మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో,
ముఖ్యఅతిథిగా హాజరైన ఆవుల రాజిరెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూలై 05:


మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ (పాక్స్) శివంపేట కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేసి, ప్రాథమిక సహకార సంఘం ప్రాంగణంలో చెట్లను నాటి సహకార భావనకు ప్రాతినిధ్యం వహించారు.ఈ కార్యక్రమంలో శివంపేట ఎస్సై మధుకర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, సీఈఓ మధు యాదవ్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్లు, యువ నాయకుడు సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కమలాపుల్ సింగ్,మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి,వారాల గణేష్, రవి నాయక్, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.సహకార సంస్థల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వాటి పాత్రపై మాట్లాడిన ఆవుల రాజిరెడ్డి , రైతులు, ఉపాధి కార్మికులు తదితరుల సంక్షేమానికి సహకార వ్యవస్థ దోహదపడుతుందన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శ్రీ లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణమహెూత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూలై 05:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికిందలాపూర్ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి జన్మ నక్షత్రం స్వాతి ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించడం జరిగింది.సకాలంలో వర్షాలు కురిసి పంటలు సంవృద్ధిగా పండలని లోకమంత ఎంతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ లోక కళ్యాణార్థం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శశిధర్, అర్చకులు ధనంజయ శర్మ, విద్యాకర చారి, యాద్వికులు ఎస్.నరసింహ చార్యులు, వి.రామకృష్ణ చారి, ఆలయ సిబ్బంది జూనియర్ సహాయకులు నరసింహారెడ్డి,భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.



# భువనగిరి జులై 5

## ప్రజా గొంతుక ప్రతినిధి

శీర్షిక:

విలేకరి
సమస్త మానవాళి మనుగడ కోసం
నీ ప్రాణాలను పన్నంగా పెట్టి ఉద్యోగం చేస్తున్న
వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!

పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను
పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!

దోపిడి దౌర్జన్యాలను కలంతో అతంచేసి
ప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా
ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!

మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను
కలంతో సమాజం ముందు వుంచుతు,
వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ
మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!

అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు
ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా
ఉండాలని మంచి రోజులు రావాలని కోరుకుంటూ...

రచన ??మంజుల పత్తిపాటి.
మాజీ డ్కెరెక్టర్
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .
యాదాద్రి భువనగిరి జిల్లా,

# మల్యాల లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

ప్రజా గొంతుక/మల్యాల



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశానుసారం మల్యాల మండల కేంద్ర రైతు వేదికలో, మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దాదాపు 35 మందికి 7 లక్షల 18 వేల రూపాయల విలువ గల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి , వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మల్లయ్య,ఎండి ఇమామ్, బుచ్చిరెడ్డి, గుర్రం వెంకన్న, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, నక్కా అనిల్ , బివి రమణ, బండి రవి , కర్ణాకర్, శంకర్ ,కోరే రెడ్డి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ కు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జులై:05

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ కు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక జూన్ 29 న మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన నల్లగొండ జిల్లా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ (600 మీటర్స్) లో ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్ పవన్ కుమార్ 600 మీటర్స్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి జూలై 5,6 న వరంగల్ జిల్లా హన్మకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు చెప్పారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,పీఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఐ ఐ టీ -బాసరలో సీటుసాధించిన శ్రీవర్షిత

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఉత్తమ బోధనతోపాటు దిశా నిర్దేశం చేసే ఉపాధ్యాయుల సారధ్యంలో చక్కటి క్రమశిక్షణతో పట్టుదలతో శ్రమించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మధిర మండల ఖమ్మం జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే ట్రిపుల్ ఐటీ బాసర లో సీటు సాధించిన విద్యార్థిని కుమారి ఏసుపోగు శ్రీవర్షిత పాఠశాలలో చదువుతున్న మిగతా విద్యార్థులకు సైతం ఆదర్శంగా నిలుస్తోంది.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని ఆత్మవిశ్వాసంతో ఉపాధ్యాయుల మార్గ నిర్దేశికత్వంలో క్రమశిక్షణతో దేన్నైనా సాధించవచ్చని శ్రీవర్షిత నిరూపించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మి గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు శ్రీవర్షితను తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులు పిచ్చయ్య,శ్రావణి లను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే ఒరవడితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీవర్షితను అందరూ దీవించారు.



# నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు మొదలైన వరద...

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై:05

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు మొదలైన వరద...ఇన్ ఫ్లో 55194 క్యూసెక్కులుఔట్ ఫ్లో : 3305 క్యూసెక్కులు...ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590.00 అడుగులు...ప్రస్తుత నీటి మట్టం : 523.60 అడుగులు... పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం :312,0450ప్రస్తుత నీటి నిల్వ 155.9228 టీఎంసీలు....జల విద్యుత్ కేంద్రంలో స్వల్పంగా కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి...



# నానో యూరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మధిర గ్రామంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని మరియు నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించడం జరిగింది. 2- 4 %ఎశ్రీ% లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. అలానే ఒక బస్తా యూరియాలో ఎంత అయితే నత్రజని పోషకం ఉంటుందో అంతే నత్రజని పోషకం 1/2 లీటరు నానో యూరియా ద్వారా లభిస్తుందని తెలియజేశారు. అలాగే యూరియాని ఒకేసారి కాకుండా పంటలో దఫ దఫాలుగా వేసుకోవాలని సూచించారు. నానో యూరియా ని అన్ని రకాల పురుగుమందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తద్వారా పంట పెట్టుబడి తగ్గుతుంది అని వివరించారు. ఆయిల్ పాము పంటను సందర్శించి రైతులకు మన మండలంలో పామాయిల్ విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత వ్యవసాయ విస్తరణ అధికారి టి జిష్ణు ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీ లక్ష్మీ రైతులు పాల్గొనడం జరిగింది.



# భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలోఆర్థికసాయం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఇటీవల బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన గీత కార్మికుడి కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ రూ5 వేలు ఆర్థిక సాహయమందించారు.బోనకల్ మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన మంద రాములు ఇటీవల ప్రమాదవశాత్తు తాటిపైనుండి కిందపడి మరణించిన ఘటన విధితమే మృతుడికి ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. ఆర్థిక సాయమందించిన అనంతరం ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ మృతుడి కుటుంబంలోని చిన్నారుల చదువుల అవసరాల నిమిత్తం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మరికొందరు దాతలు ముందుకొచ్చి ఈ కుటుంబంలోని చిన్నారుల చదువుకు భరోసానివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగం సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన జెన్కో డైరెక్టర్ పిల్లి బాలరాజ్ ను కలిసిన అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం నాయకులు

ప్రజా గొంతుక కూకట్ పల్లి

ఇటీవల తెలంగాణా రాష్ట్ర జెన్కో డైరెక్టర్ గా పదవి భాద్యతలు చేపట్టిన పిల్లి బాలరాజ్ గారిని నగరంలో ఉన్న జెన్కో కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలభోకే తో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు ఆర్.పి.ఐ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ పద్మారావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు ప్రభుదాస్, అప్పలరాజు, పుణ్య భాను ప్రకాష్, రాందేవ్, మోహనకృష్ణ,జోసెఫ్ కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

4

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం 06 జూలై 2025

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు డివైఎఫ్ఐ ఐద్వా సంఘాల మద్దతు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జులై 9 న జరగబోతున్న సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య,డివైఎఫ్ఐ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, ఐద్వా కుత్బుల్లాపూర్ మండల కమిటీలు సమ్మెకు పూర్తిగా మద్దతు ప్రకటిస్తు షాపూర్ నగర్ కార్యాలయంలో సమ్మె పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పసుల అంజయ్య, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు, ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి మాట్లాడుతూ.... యువతీ యువకులు మహిళలు నిరుద్యోగులు అందరూ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జులై 9న సార్వత్రిక సమ్మెను మన ప్రాంతంలో కూడా జయప్రదం చేయాలని అన్నారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని 8 గంటల పని విధానం ఉండాలని అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలని కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాల రద్దు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ఎండి భాష, యువజన సంఘం నాయకులు సాయికుమార్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్లకు వెలుగు ఇస్తున్న సుంకిరెడ్డి సేవలు

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి
ఒకే రోజులో 800 మందికి పైగా సేవలు.. శస్త్రచికిత్సల కోసం 35 మందికి ఎంపిక
కల్వకుర్తి, జూలై 5 (ప్రజా గొంతుక. రాజమోని రవీందర్ గౌడ్)



పేదల కళ్లలో వెలుగు నింపే ప్రయత్నంగా కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభమైంది. ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి.వైద్య శిబిరాన్ని కల్వకుర్తి కోర్టు సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని సందర్శించిన ఆమె, వైద్య సేవలను పరిశీలించారు. అవసరమైన చికిత్సలపై వైద్యులతో చర్చించారు. కంటి అద్దాల పంపిణీ, శస్త్రచికిత్సల ఏర్పాట్లపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ"సమాజానికి సేవ చేయాలనే తపనతో సుంకిరెడ్డి గారు చేస్తున్న సేవలు ప్రశంసనీయం. నిరుపేదలకు చూపు కలిగించేలా ఈ కార్యక్రమం కొనసాగుతుండడం అభినందనీయం. ఇలాంటి సేవా దృక్పథం ప్రతి ఒక్కరిలో ఉండాలి" అని తెలిపారు.ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు డాక్టర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ"కంటి చికిత్సలపై సమగ్ర శిబిరం నిర్వహించడం గొప్ప విషయం. సర్జరీ అవసరమున్న పేషెంట్లను కూడా ఎంపిక చేసి ఉచితంగా చికిత్స చేయించటం ఎంతో అనుకరణీయం. కల్వకుర్తిలో ఇలాంటి శిబిరం జరగడం సంతోషకరం" అని అభిప్రాయపడ్డారు.శిబిరం వివరాలు ఇలా ఉన్నాయి: 800 మందికి పైగా శిబిరానికి హాజరు 600 మందికి కంటి పరీక్షలు 35 మందికి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక 300 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ"నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న పేదవారిని గుర్తించి వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ప్రారంభించాం. ప్రతి ఒక్కరి కళ్లలో వెలుగు చేరే వరకు మా సేవలు కొనసాగుతాయి. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీమతి శ్రీదేవి మేడం, డా. దామోదర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు" అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీసీ బాలరాజు, యువజన నాయకులు పర్వపాకుల రమేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# సీఎమ్ఆర్ మోడల్ హైస్కూల్లో ఉత్సాహంగా గ్రీన్ డే ర్యాలీ

ప్రజా గొంతుక హైదరాబాద్






సీఎమ్ఆర్ మోడల్ హైస్కూల్ పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ విద్యార్థులు, సిబ్బంది తల్లిదండ్రుల నుండి ఎంతో ఉత్సాహంతో చురుకైన భాగస్వామ్యంతో గ్రీన్ డేను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సి. గోపాల్ రెడ్డి, డైరెక్టర్ ఎస్.కె. రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సత్తి బాబు, వైస్ ప్రిన్సిపాల్ మోహన్ హాజరయ్యారు.విద్యార్థులు ఆకుపచ్చ రంగు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రేరణనిచ్చింది. క్యాంపస్‌ను ఆకుపచ్చ నేపథ్య అలంకరణలతో అందంగా అలంకరించారు. విద్యార్థులు వివిధ రకాల ఆకుపచ్చ రంగు దుస్తులు, క్యాప్ లు ధరించారు.మొక్కల పెంపకం, పర్యావరణ అనుకూల ర్యాలీ మొదలైన అనేక రకాల కార్యకలాపాలు జరిగాయి.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇది గొప్ప విజయాన్ని సాధించిందని పాఠశాల యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొన్నందుకు ప్రశంసలు అందుకున్నారు. యువతరంలో పర్యావరణ బాధ్యతను పెంపొందించడానికి వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# వికలాంగులకు పెండింగ్ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి

తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేసిన ఎన్‌పీఆర్‌డీ నేతలుస్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ షాద్‌నగర్, జూలై 5:ప్రజా గొంతుక




రాష్ట్రంలోని వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) డిమాండ్ చేసింది. శుక్రవారం షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూక్‌నగర్, కొందుర్గు, చౌదర్ గూడ మండలాల్లోని తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేసింది.ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు ఆశన్న నేతృత్వంలో ఈ వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఫరూక్‌నగర్ మండల డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్, కొందుర్గు మండల తహసీల్దార్ రాకేష్, చౌదర్ గూడ మండల జూనియర్ అసిస్టెంట్ సౌందర్య ఈ వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ,తెలంగాణలో సుమారు 43 లక్షల మందికి పైగా వికలాంగులు ఉన్నారు. వీరిలో 24 లక్షల మందికి పైగా చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా%ౌ% ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. దాంతో చాలా మంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వీరి పట్ల దృష్టి సారించాలి," అని తెలిపారు.ప్రధాన డిమాండ్లు ఇవే పెండింగ్ పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలి.వికలాంగుల కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలి.ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి,తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాల్లో అమలవుతున్న చట్టాలను తెలంగాణలో కూడా అమలు చేయాలి తెలంగాణలో కూడా ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం ఉందని, అప్పుడే వికలాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని ఎన్‌పీఆర్‌డీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో నాయకులు హెచ్. నెహ్రూ, సత్యమ్మ, మురళీధర్ రెడ్డి, అంజయ్య, వసంత, నాగారం యాదయ్య, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# దూల్మిట్ట మండలం రైతు వేదికలో ఆయాలకు శిక్షణ

మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిధి//(ఏలూరి, బాలకృష్ణ) జులై::05

ఈరోజు దూల్మిట్ట మండలం రైతు వేదికలో (రిలయన్స్ అండ్ క్రై ఆర్గనైజేషన్) వారు ఆయాలకు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూపర్వైజర్ రేణుక సెంటర్ శుభ్రత గురించి మరియు పిల్లలను ప్రేమగా చూసుకోవడం గురించి తెలియజేశారు. బ్లాక్ కోఆర్డినేటర్ నవత ఈవెంట్స్ సమయంలో హెల్పర్ యొక్క పాత్ర గురించి పిల్లలకు ప్రీస్కూల్ యాక్టివిటీస్ లో హెల్పర్ పాత్ర సి.ఆర్.పి ఉమా టీచరు మీటింగ్లకు వెళ్లినప్పుడు హెల్పర్ యొక్క పాత్ర గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ రేణుక,బ్లాక్ కోఆర్డినేటర్ నవత,సి.ఆర్.పి ఉమా,మరియు బైరాన్ పల్లి సెక్టార్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# సిటీకేబుల్ రిపోర్టర్ రాకేష్‌కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పరామర్శ

తండ్రి మరణవార్త తెలుసుకుని ఇంటికి వెళ్లి సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే
షాద్‌నగర్, జూలై 5 (ప్రజా గొంతుక):

ఇటీవల తండ్రిని కోల్పోయిన సిటీకేబుల్ రిపోర్టర్ రాకేష్ ను మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా రాకేష్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య మాట్లాడుతూ ఒక తండ్రి కోల్పోవడం కుటుంబానికి తీరని లోటు. రాకేష్ కుటుంబానికి ఈ విషాద సమయంలో మా మద్దతు ఉంటుంది," అని తెలిపారు.




# ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజా గొంతుక (హత్నూర జులై05)

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు డా: మహమూద్ తెలిపారు.శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా 306 మందికి టెస్టు లు చేయగా అందులో 70 మంది అడ్మిషన్ అయ్యారని వారినీ సోమవారం రోజు బస్సులో తీసుకువెళ్ళి వారికి అవసరమైన చికిత్స అందిస్తామని ఆయన సూచించారు. ఈ రోజు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చిందని,మిగతా పేషట్లకు వారికి కావాల్సిన టాబ్లెట్స్,సిరప్,చిన్న పిల్లలకు అవసమైన మందులు అందచేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహమూద్,తోపాటు జనరల్ పిజిషియన్,ఆర్థోపెడిక్, కంటి వైద్యులు ఉన్నారు. కాగా సిరిపురం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరా న్ని ఏర్పాటు చేసినందుకు మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్,శ్రీ కాంత్ రెడ్డి,నగేష్ గౌడ్,రంగా రెడ్డి,భిక్షపతి,లచ్చయ ధన్యవాదాలు తెలిపారు.

## మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించి లబ్ధిదారులకు

# ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల అభివృద్ధిపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హౌసింగ్ కార్పొరేషన్, మున్సిపల్ శాఖతోపాటు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద....మంజీరా నీటి సౌకర్యం, సివరాజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, లిఫ్ట్ ల నిర్వహణతో పాటు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు.కరెంట్ మీటర్లను జిహెచ్ఎంసి పేరు మీద కాకుండా లబ్ధిదారుల పేరుకు మార్చి బిల్లును ఇవ్వాలన్నారు.పారిశుద్ధ నిర్వాహణలో భాగంగా చెత్త సేకరణను చేపట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ఎమర్జెన్సీ సమయంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఆరోగ్య కేంద్రంతో పాటు మహిళ, శిశు, గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే అంగన్వాడి సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు సాబేర్ అలీ, వెంకటేష్ నాయక్, హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ రవీందర్, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బాలాజీ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్,  జక్కుల శ్రీనివాస్, సునీల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో

# రోబోటిక్,ఏఐ ల్యాబ్ ప్రారంభం

ప్రజా గొంతుక  కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.)తరగతి గదులను శనివారం బిఆర్ఎస్ విప్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులక నుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు.విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి  అయన అభినందనలు తెలిపారు.రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చున్నారు.  ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి,కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్, వివిధ ట్రస్మా కే. శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ ఫెడరేషన్ఆర్గనైజేషన్ సెక్రటరీగా చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 05:



మెదక్ జిల్లా. తూప్రాన్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ 2025 సమావేశంలో శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తెలంగాణ స్టేట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకోబడినందున శ్రీ కొంగరి అనిల్ కుమార్ నేషనల్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ మరియు పుచ్చల రాంబాబు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ శ్రీ చిగుళ్ళపల్లి శ్రీనివాస్ గుప్తా ను సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి హ్యూమన్ రైట్స్ గురించి వివిధ అంశాలు తెలియజేయడం జరిగింది. అట్టడుగు వర్గాలకి ఏ విధంగా హ్యూమన్ రైట్స్ తరఫున లాభాలు చేకూర్చాలో తెలియజేశారు.శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఇకపై బీద ప్రజలకు మన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ తరఫున సహాయ సహకారాలు అందజేయాలని కోరుకున్నారు.అదేవిధంగా దొంతి గ్రామానికి చెందిన బొడ్డు సుధాకర్ కి కూడా శనివారం తూప్రాన్ గ్రామంలో జరిగినటువంటి సమావేశంలో నర్సాపూర్ కాన్స్టెన్సీ ప్రెసిడెంట్గా ఎన్నుకొని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎంపీడీవో సతీష్  కూడా పాల్గొన్నారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్,(జులై 05)సూర్యాపేట:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు (ఎస్) 6 నుంచి 10వ తరగతి

1982 నుంచి 1988  బ్యాచ్ పూర్వ విద్యార్థిని, విద్యార్థులు శనివారం నెమ్మికల్ ఏవిజి ఫంక్షన్ హాల్ నందు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి  గురువులైన శర్మ ,చిలుమల రామిరెడ్డి, మహంకాళి కృష్ణమూర్తి, గిలకత్తుల జానయ్య ,లను శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.  37 సంవత్సరాల తర్వాత కలుసుకున్నటువంటి మిత్రులు ఉద్వేగ భరిత వాతావరణంలో వారి యొక్క పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## ట్రినిటీ హై స్కూల్ లో కిడ్స్ డే సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో శనివారం రోజు కిడ్స్ జోన్ లో గ్రీన్ డే సంబరాలు ఘనంగా చేశారు. ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ పిల్లలకు గ్రీన్ డే గ్రీన్ కలర్స్ గురించి వివరించారు.గ్రీన్ కలర్స్ లో ఉన్న కూరగాయలు  మరియు వివిధ రకాల వస్తువుల  గురించి ప్రాక్టికల్ గా వివరించారు నర్సరీ విద్యార్థులకు గ్రీన్ కలర్ లో ఉన్న వివిధ రకాల కూరగాయలు ప్రదర్శించి వాటి పేర్లు తెలియజేశారు అలాగే ప్రకృతిలో గ్రీన్ కలర్స్ ఆవశ్యకతచెట్లని నాటాలని వాటి సంరక్షించాలని పిల్లలకు తెలియజేశారు చెట్లు నాటి సంరక్షణ వలన మనకు ఆక్సిజన్ మరియు నీరు సమృద్ధిగా లభించును అని పిల్లలకు వివరించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియుఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లోవ కుమారి భార్గవి సుమలత స్వరూప పూజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన బిజెపి అధ్యక్షుని కలిసిన మంచి గిరీష్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూలై 05:



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినటువంటి రామచందర్ రావు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పోతారం గ్రామానికి చెందిన మనోరాబాద్ మండల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ యువ నాయకుడు మంచి గిరీష్, కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా రామచంద్రరావు నాయకత్వంలో పనిచేయడానికి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు సంసిద్ధంగా ఉన్నారని తెలపడం జరిగింది.

## దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం మాతృమూర్తి పుచ్చకాయల అచ్చమ్మ దశదినకర్మకు కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామంలో హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మదిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఏర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య అనుమోలు కృష్ణారావు  మండల మైనార్టీసీలు అధ్యక్షులు షేక్ జాన్ బాషా యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బో %శీ%దయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వ్యసనంపై అవగాహన కల్పిస్తూ “అరె సంజయ్ జర బంజెయ్రాగంజాయి”పాటవిడుదల

అంజనీమాత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మండికారి బాలాజీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నల్లమల ప్రాంతానికి చెందిన కొంతమంది యువకులు కలిసి మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన “అరె సంజయ్ జర బంజెయ్ రా గంజాయి” అనే వీడియో పాటను నల్లమల రాగం సంస్థ ద్వారా విడుదల చేశారు. ఈ పాట రూపకర్తలను అంజనీమాత సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఇచ్ డియన్ హైస్కూల్ ఆవరణలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండికారి బాలాజీ మాట్లాడుతూ యువత దేశ ఆస్తి అని, వారు మాదకద్రవ్యాలకు బానిసలవడం భవిష్యత్కు ప్రమాదకరమని హెచ్చరించారు. గంజాయి వాడకాన్ని నిరోధించేందుకు ఈ పాట ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నటీ అనిత ఈ పాటలో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ కరుణస్వామి, మిర్యాల విజయ్ కుమార్, అధ్యక్షురాలు రాజపుత్ర సునీతబాయి, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్ పాల్గొన్నారు. పాటలో నటించిన నటీనటులు రమేష్, బుల్లితెర నటి అనిత, రచయిత-దర్శకులు ఓబులశెట్టి హేమలత, సంగీతాబాయి, సీతమ్మ, బట్టి జగదీష్ గౌడ్, మంగమ్మ, కవిత, దుర్గాబాయిలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 06 జూలై 2025

# నిరుద్యోగులు సంఘటితం కావాలి

ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలి బడుగు, బలహీనవర్గాల నాయకత్వంలో ప్రభుత్వాలు రావాలి
సూర్యాపేట నిరుద్యోగ విద్యార్థి మహాసభలో విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు



ప్రజా గొంతుక న్యూస్,(జులై 05)సూర్యాపేట:నిరుద్యోగులు సంఘటితమై శాంతియుతమైన పోరాటం ద్వారానే నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమకారులు, డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, అశోక అకాడమీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పాలకూరి అశోక్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల సాధనకై అనుములపురి జనార్ధన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శనివారం ఏర్పాటుచేసిన నిరుద్యోగ విద్యార్థి మహాసభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగులు సంఘటితం కావాలి తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని, గతంలో తెలంగాణ మహాసభ ఇక్కడి నుంచే ప్రారంభమైందని, బండి యాదగిరి లాంటి వాళ్ళు ఈ ప్రాంతం వారేనని గుర్తు చేశారు. నిరుద్యోగ విద్యార్థి మహాసభ ఇక్కడి నుంచే నాంది పలకటం హర్షనీయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటుపరంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగులకు కల్పించి ఉద్యోగ కల్పనకు స్కిల్ డెవలప్మెంట్ కొరకు ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే రిటైర్మెంట్ కాల పరిమితిని 61 నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక విలవిలాడుతున్నారని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే అన్ని ఖాళీలను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల ప్రభుత్వాలు వచ్చినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని మండల్ కమిషన్ ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కాకుండా కేవలం 22 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని, మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సంజీవ్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు ఏ, వేణు కుమార్, చామకూరి రాజు, జి,వి, గౌడ్, ఇంద్ర నాయక్, అర్జున్, దామోదర్ రెడ్డి, నరసింహ నాయక్,ఎల్, నాగేశ్వరరావు నాయక్,భద్రు,తదితరులు పాల్గొన్నారు.




# స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

విద్యార్థుల గోడు ప్రభుత్వానికి పట్టదావేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు
వలిగొండ జులై 5 ప్రజా గొంతుక ప్రతినిధి

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూనియర్ కళాశాల బయట పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలన్నారు నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరకు వస్తావున్న పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయని ఆరోపించారు స్కాలర్షిప్లు రాక ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వక ఫీజులు కట్టాలని యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే విద్యార్థులు ఫీజులు కట్టలేక ప్రవేట్ కళాశాలలో చదవలేక డ్రాప్ అవుట్ అవుతున్న పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరిగింది లేకపోతే ఎస్ఎఫ్ఐగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ సిద్ధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్ నాయకులు చింటూ సాయి మనోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని

## కార్మిక సంఘాల జేఏసీ (జాయింట్‌యాక్షన్‌కమిటీ)

ప్రజా గొంతుక న్యూస్ జులై ఐదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని సారయ్య తీవ్రంగా ఖండించారు. ఈ చర్య కార్మిక వర్గాలను కట్టుబానిసలుగా మార్చేందుకు బీజేపీ ప్రభుత్వం పన్నిన కుట్ర అని ఆయన ఆరోపించారు. స్వాతంత్ర్యానికి పూర్వం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్నారని, చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తున్నారని విమర్శించారు. పార్లమెంటులో సంఖ్యాబలం ఉందని నల్ల చట్టాలను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకుంటున్నారని సారయ్య అన్నారు.కార్మిక హక్కుల ఉల్లంఘన, ప్రైవేటీకరణపై ధ్వజంప్రపంచ కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినాలను ఇప్పుడు 12 నుంచి 16 గంటలకు పెంచుతూ, కార్మికులకు ద్రోహం చేస్తున్నారని సారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు బ్లాకులను ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణికి కాకుండా ప్రైవేటువారికి అప్పగిస్తూ సింగరేణిని పూర్తిగా ప్రైవేటీకరించడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఒకప్పుడు 1.2 లక్షల మందికి పైగా ఉన్న సింగరేణి కార్మికుల సంఖ్యను నేడు 37 వేలకు తగ్గించారని గుర్తు చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.రైతుల పోరాటం స్ఫూర్తితో సమ్మెకు పిలుపుఢిల్లీలో రైతులు నిర్వహించిన పోరాటం, నల్ల చట్టాలను రద్దు చేయించుకుని సాధించిన విజయాన్ని సారయ్య గుర్తు చేశారు. రైతుల స్ఫూర్తితో దేశంలోని అన్ని కార్మిక వర్గాలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె కార్మిక వర్గాల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతోందని, ఈ సమ్మెను జయప్రదం చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, కార్యకర్తలు, పీవీకే కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన సీనియర్ కార్యకర్తలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గుర్తించాలి.
మండల కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్.



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విధంగా మాట్లాడారు.నిన్న జరిగిన కాంగ్రెస్ పార్టీ సమస్త గత నిర్మాణం కోసం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి గొప్పగా మాట్లాడడం హర్షనీయం అన్నారు.కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటూ గత కొన్ని సంవత్సరాల నుండి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసి పనిచేసిన మండల,జిల్లా సీనియర్ కార్యకర్తలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరినారు.ఈ మధ్యకాలంలో పదవుల కొరకు పార్టీలు మారిన వ్యక్తులను ప్రభుత్వం గుర్తించి వారికి మాత్రమే పదవులను అప్పజెప్పడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సీనియర్ కార్యకర్తలు చాలామంది పార్టీలో ఉన్నారు.వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని సూచించారు.ఈ విషయంపై పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పార్టీ సీనియర్ కార్యకర్తలను గుర్తించి ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకోని వెళ్ళాలని కోరినారు.

# జ్ఞాన వికాసాన్ని కలిగించే చదువును అందిద్దాం

భారత అత్యున్నత ఉద్యోగార్జనకై విద్యార్థులను సిద్ధం చేద్దాం
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల పురపాలికలోని బాలికల గురుకుల కళాశాలలో శనివారం రోజు పాలకుర్ల శివయ్య గౌడ్ స్వారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షల పైన అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ హెచ్. స్మిత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త మరియు మోటివేటర్ బడుగు శ్రీరాములు మాట్లాడుతూ జ్ఞాన వికాసానికి పుస్తక పఠనం చేస్తుందని అదేవిధంగా భారత అత్యున్నత ఉద్యోగార్జనకై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష విధానములో ఉన్న మౌలిక అంశాల స్వరూపాన్ని విద్యార్థులకు తెలియపరిచారు. నీట్ లేదా ఐఐటి ప్రవేశ పరీక్షల పైన మాత్రమే అవగాహనను కలిగి ఉంటున్నారు. అంతకంటే గొప్ప అంశమైన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షా విధానములు తెలియక అది మన వలన కాదనే సంకల్పంతో ఉంటున్నారు. కావున గ్రామీణ ప్రాంత విద్యార్థులకు యూపీఎస్సీ పరీక్షలపై అవగాహన కలిగించి ఆచరించే విధంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి పిఎస్విజి ఫౌండేషన్ కృషి చేస్తుందని అందులో భాగంగానే యుపిఎస్సి స్టడీ మెటీరియల్ ని గ్రంథాలయం కొరకు విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపల్ కు అందజేయడం గొప్ప విషయం అన్నారు. మనిషి మర మనిషికి దాసుడు కాకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పి ఎస్ వి జి ఫౌండేషన్ చైర్మన్ మురళి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ ను వెలికి తీయడానికి ఈ స్టడీ మెటీరియల్ దోహదపడుతుందని, అదేవిధంగా యుపిఎస్సి పరీక్ష విధానములోని మెలుకువలను నేర్పడానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్స్ చేత ప్రోత్సాహక తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల విద్య నుండి యుపిఎస్సి పరీక్షలలోని అంశాలు విద్యార్థులు తెలుసుకున్నట్లయితే తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాల నుండి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు గా ఎంపిక అవుతారని పేర్కొన్నారు. కళాశాల ఏటీపి హేమ మరియు కళాశాల విద్యార్థులు, యు పి ఎస్ సి కి శిక్షణ తీసుకుంటున్న హారిక, వాణి, అక్షయ పాల్గొన్నారు.

# మానవత్వంతో మట్టి రోడ్డు మరమ్మతులుచేస్తున్నమోహన్ నాయక్

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని, అల్లపూర్ గ్రామపంచాయతీ చాకలి పల్లి తండా ముజహిద్ పూర్ గ్రామం నుండి గతంలో భిటి రోడ్డు సాంక్షన్ కావడం జరిగింది, కొన్ని సమస్యల వల్ల బీటు రోడ్డు పనులు చేయడం లేక చాకలి పల్లి తండాకు అడవి ప్రాంతాల గల తండా కాబట్టి ఫారెస్ట్ ఆఫీసర్ వల్ల అదే విధంగా అన్ని అప్లికేషన్స్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పరంగా పనులు పూర్తి అవడం జరిగింది త్వరలోనే బీటీ రోడ్డు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలపరంగా గ్రామ యువ నాయకులు మోహన్ నాయక్ గ్రామంలో తప్పకుండా బిటి రోడ్డు పనులు చేయిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి ఆదేశాల పరంగా త్వరలోనే పనులు ప్రారంభం చేస్తామన్నరు, ముజాహిద్పూర్ నుండి చాకలి పల్లి వెళ్లే మట్టి రోడ్డు గుంతలు గుంతలుగా మారింది చాకలి పల్లి గ్రామానికి చెందిన యువకులు ఇట్టి విషయాన్ని యువ నాయకుడు మోహన్ నాయక్ కు తెలిపారు వెంటనే వారు స్పందించి వారి సొంత నిధులతో తన గ్రామానికి మట్టి వేయించడం జరిగింది, వారితోపాటు ఈ కార్యక్రమంలో వారి గోపాల్ పట్లవర్ సంతోష్ బానోత్ ప్రవీణ్ హనుమంతు పట్ల డాన్సింగ్ నాయక్ గ్రామ ప్రజలు స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఆదివారం 06 జూలై 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# గురుకులాల లో విద్యా,మౌలిక సదుపాయాల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (నర్సాపూర్ జులై 05)


కౌ డి పల్లి మండలం లోని విద్యా సంస్థల్లో శని వారం నాడు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యా మౌలిక సదుపాయాల పరిరక్షణ పై దృష్టి తో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.కౌధిపల్లి మండలం తునికి మహాత్మా జ్యోతిబా పూలే ,తెలంగాణ వెనుకబడిన తరగతుల బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ను ,తెలంగాణ రాష్ట్రం గిరిజన బాలికల మిని గురుకులం,తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర అప్గ్రేడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ను సంబంధిత ప్రిన్స్ పాళ్ళతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని రెసిడెన్షియల్ గురు కులాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా మౌలిక సదుపాయాల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి తో తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు.తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు.అలాగే దార్మెటరీలు,అన్ని రెసిడెన్షియల్ పాట శాలలో నూతన మరుగు దొడ్లు నిర్మించేందుకు, టెయిలెట్స్ తదితర వసతులపై అరా తీసారు.అవసరమైన అభివృద్ధి పనులపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థుల భద్రత,అభ్యాసం ,మౌలిక వసతులు మెరుగు కోసం తనిఖీలు నిర్వహించడం మెరుగైన సౌకర్యాల కోసం సర్వే రిపోర్టును ప్రభుత్వానికి నివేదిస్తామని ఆయన తెలిపారు.

# జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయడానికి బైక్ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయడానికి బైక్ ర్యాలీ కేంద్ర ప్రభుత్వ ప్రజా ,కార్మిక, విధానాలకు వ్యతిరేకంగా జులై 9న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండి పాషా కోరారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కందాల రంగారెడ్డి స్మారక భవనం నుండి చౌటుప్పల వివిధ ప్రజా సంఘాల నాయకులు, బైక్ ర్యాలీ ద్వారా సమ్మెను జయప్రదం చేయండి అంటూ నినదిస్తూ, ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం పార్టీ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి.1991 తర్వాత దేశంలో అమలు జరిపిన నూతన ఆర్థిక విధానాలు ప్రవేశ పెడుతున్నాయన్నారు. 2014 సంవత్సరం తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేస్తున్నారని ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను ప్రభుత్వం తెచ్చిందన్నారు.1). పారిశ్రామిక సంబంధాల కోడ్ బి2020 నీ.2). సామాజిక భద్రత కోడ్ ని.3). వేతనాల కోడ్ ని.4). వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్స్ కోడ్స్ నీ తేవడం వల్ల దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వర్గాలలో ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. అందుకని జులై 9న జరిగే సమ్మె ద్వారా ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, గోపగోని లక్ష్మణ్, దండ అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, మాంద్ర శ్రీను, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బాతరాజు దశరథ, బొడ్డు అంజిరెడ్డి, జొన్న కంటి దేవయ్య, భోజనం యాదయ్య, నేరడి మహేష్, బాబండ్లపల్లి స్వామి, పెంటయ్య, పాపయ్య, మంగమ్మ, మాంద్ర కోటయ్య, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది. 9న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండి పాషా కోరారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కందాల రంగారెడ్డి స్మారక భవనం నుండి చౌటుప్పల వివిధ ప్రజా సంఘాల నాయకులు, బైక్ ర్యాలీ ద్వారా సమ్మెను జయప్రదం చేయండి అంటూ నినదిస్తూ, ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం పార్టీ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి. 1991 తర్వాత దేశంలో అమలు జరిపిన నూతన ఆర్థిక విధానాలు ప్రవేశ పెడుతున్నాయన్నారు. 2014 సంవత్సరం తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేస్తున్నారని ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను ప్రభుత్వం తెచ్చిందన్నారు.1). పారిశ్రామిక సంబంధాల కోడ్ బి2020 నీ.2). సామాజిక భద్రత కోడ్ ని.3). వేతనాల కోడ్ ని.4). వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్స్ కోడ్స్ నీ తేవడం వల్ల దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వర్గాలలో ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. అందుకని జులై 9న జరిగే సమ్మె ద్వారా ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, గోపగోని లక్ష్మణ్, దండ అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, మాంద్ర శ్రీను, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బాతరాజు దశరథ, బొడ్డు అంజిరెడ్డి, జొన్న కంటి దేవయ్య, భోజనం యాదయ్య, నేరడి మహేష్, బాబండ్లపల్లి స్వామి, పెంటయ్య, పాపయ్య, మంగమ్మ, మాంద్ర కోటయ్య, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

(ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి డి కుమార్)

మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు మేనకోడలు వర్షిని ని నూతన వస్త్రలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు డైరెక్టర్ రామారావు బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మనేని భరత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ సుఖిన నాగరాజు మండల నాయకులు జంగిల్ నగేష్ ఉపాధ్యక్షులు లోన శ్రీనివాస్ అజ్మీర తిరుపతి మండల యూత్ నాయకులు అమ్మ రోహిత్ కోర్కెల ప్రశాంత్ అసలా అశోక్ కొలుగూరి సుమంత్ అల్లపురం ప్రదీప్ సుకిన్ శ్రీను దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు

పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు ప్రజా గొంతుక జూలై 5 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి





అశ్వరావుపేట:యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలి అని శనివారం నాడు అశ్వరావుపేట మండలం దురదపాడు గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం పాల్వంచ డివిజన్ జనరల్ కౌన్సిలింగ్ సభలో పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు అన్నారు.ఈ సందర్భంగా వాసం బుచ్చిరాజు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు.దేశంలో కోట్లాదిమంది యువకులు,ఉపాధి లేక రోడ్లపై నిరాశలై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు.పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా,ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు.కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని,నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నుప భాస్కర్ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ...మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది.యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యవసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారని,పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సభ కు కాకా వెంకటేష్ కుంజా అర్జున్ సున్నం జగన్ అధ్యక్షత నిర్వహించగా సంఘ జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.సంఘ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పద్దం లక్ష్మణ్ రావు, బాడిష లక్ష్మణరావు లను ఎన్నుకోవడం జరిగింది.కోశాధికారి సున్నం జగన్ కమిటీ సభ్యులుగా కుంజ అర్జున్ ఈసం అశోక్ కారం మల్లేష్ ఊకే మహేష్ ఓరుగంటి శీను లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సభలో యువతరాన్ని ఉద్దేశించి పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు భూలక్ష్మి,రైతు సంఘ మండల అధ్యక్షులు పండ ముత్యాలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి ప్రగతిశీల యువజన సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకుదరఖాస్తులుఆహ్వానం

జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్‌కర్నూల్ :-



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు%-%2025 కోసం అర్హులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లేదా ఉపాధ్యాయులుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల సేవా అనుభవం ఉన్న వారు ఈ అవార్డుకు అర్హులు అని ఆయన పేర్కొన్నారు.జూలై 13వ తేదీ లోగా %అఫ్ఊశీఅుశ్రీఖఝుతీసరశీఝఎష్ట్రవతీం.వఽబఎ్ఊశీఅ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసిన ప్రతిని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావును 63025 38858 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 06 జూలై 2025

# కక్షీ దారుల సంతృప్తే న్యాయవాదుల కు సంతోష దాయకం కావాలి

## హైకోర్ట్ రిటైర్డ్ న్యాయమూర్తి... ప్రజా గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఐఏఎల్ స్టడీ సర్కిల్లో మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ కక్షీ దారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకంగా ఉండాలని హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. మధిరలోని రీక్రియేషన్ క్లబ్లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్,ప్రొఫెషనల్ ఎథిక్స్ అను అంశాలపై ఉపన్యసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో న్యాయవాదులు ఫీజులే ప్రధానంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని దానికంటే క్లైంట్ ముఖం మీద కనపడే సంతృప్తే 10 రెట్ల ఫీజుతో సమానమన్నారు. ప్రస్తుతం న్యాయం కాస్టలీగా మారిందని సామాన్యుడు సుప్రీంకోర్టు మెట్లెక్కే పరిస్థితి లేదన్నారు.ప్రజాస్వామ్యంలో శాసన సభ, న్యాయవ్యవస్థ ,కార్యనిర్వహక శాఖలలో ఎవరి పాత్ర వారికే ఉంటుందని ఒకరి పాత్రలోకి మరొకరు చొచ్చుకపోకూడదు అన్నారు. శాసనసభలో ఆమోదం పొంది వచ్చే చట్టాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని లేని యెడల ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందన్నారు. రాజ్యాంగంలో సూత్రాలను శాసనసభలో చేసే చట్టాలు పుల్లంగించినప్పుడు న్యాయ వ్యవస్థ కచ్చితంగా న్యాయ సమీక్ష చేయాల్సిందేనన్నారు. న్యాయ సమీక్ష అధికారం కోర్టులకు లేనప్పుడు న్యాయ వ్యవస్థ యొక్క రూపం ప్రజాస్వామ్యంలో కనుమరుగైపోతుందన్నారు. కంప్యూటర్ కాలంలో కూడా భారతదేశంలోని ప్రజలు కోర్టులపై నమ్మకాన్ని పోగొట్టుకోలేదని కొన్ని సందర్భాలలో నిరూపన అయిందన్నారు.ఎప్పుడైతే శాసన కార్యనిర్వాహక శాఖలు న్యాయవ్యవస్థలోకి చొచ్చుక వచ్చి ప్రభావితం చేయాలని చూస్తాయో అప్పుడు ఆ మూడిటి మధ్య ఉన్న సంబంధం తెగిపోతుందన్నారు. న్యాయ వ్యవస్థకు విలువలకు విడదీయరాని బంధం ఉందని నిజాయితీ విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తులను న్యాయవ్యవస్థ నెత్తిన పెట్టుకుందని ఆయన అభిప్రాయపడ్డారు.గతంతో పోల్చితే ప్రస్తుతం యువతరం న్యాయవిద్యను చదవటానికి ముందుకు రావటం హర్షించదగ్గ విషయమన్నారు.ఎంతమంది యువ న్యాయవాదులు న్యాయవృత్తిలోకి వస్తే అంత త్వరగా కేసులు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మానవ సంబంధాలు విలువలు క్రమేణ దూరమవుతున్న ఈ రోజుల్లో న్యాయవాదులు ఉన్నత విలువలతో అందరికీ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు.వివాహ బంధాలను తెలుగింపులు అంశాలు కోర్టులో కేసులు ఎక్కువ ఉండటం దేశానికి మంచిది కాదన్నారు.తద్వారా వివాహ వ్యవస్థ నాశనమై భారతదేశ సారూప్యత దెబ్బతింటుందన్నారు. న్యాయవాదులకు ప్రజాసంబంధాలు అవసరమన్నారు.సమాజ అభివృద్ధికి చట్టం తోడ్పడుతుందని న్యాయవాదులు బంధుమిత్రులతో సత్సంబంధాలు కొనసాగించాలని, పేదల నివసించే ప్రాంతాలకు వెళ్లి వారికి న్యాయ పరిజ్ఞానాన్ని కల్పించాలని,కార్మికులకు వారి హక్కుల గురించి తెలియజేయాలన్నారు.క్రాస్ ఎగ్జామినేషన్ గురించి మాట్లాడుతూ డిఫెన్స్ లాయర్ ఒక పరిశోధకుడిగా న్యాయపరమైన అన్ని విషయాలు తెలిసి ఉండేలా కేసులను అధ్యయనం చేయాలన్నారు.కేసుల పరిష్కారానికి రాజీనే సరైన మార్గం అన్నారు.తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తీసుకురావాల్సిందేనన్నారు.లైఫ్ ఇన్సూరెన్స్తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై,బార్ కౌన్సిల్పై ఉందన్నారు.వృత్తిలో న్యాయవాదుల మెలుకులు తెలపటానికి,నైపుణ్యతను పెంచడానికి శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. న్యాయవాదుల హక్కుల కొరకు కౌన్సిల్లో ప్రస్తావిస్తామన్నారు. సీనియర్ మామిడి హనుమంతరావు మాట్లాడుతూ నూతనంగా మారిన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023,భారతీయ న్యాయ సంహిత - 2023 భారతీయ సాక్ష్య అధికారనియం - 2023 చట్టాల వలన నేరస్తులు తప్పించుకునే అవకాశం లేదన్నారు.ఈచట్టాలు పోలీసులకు ఎక్కువగా ఉపయోగపడే అవకాశాలున్నాయన్నారు. పోలీసులు ఒకవేళ మరో దృష్టి కోణంతో ఆలోచిస్తే సామాన్యుడికి ఈచట్టాల వల్ల నష్టం చేకూరుస్తుంది అని అన్నారు.టెక్నాలజీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎలక్ట్రానిక్ సాక్షాలను కూడా ప్రధాన సాక్షాలుగా గుర్తించే కారణంగా నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేరన్నారు.శిక్షణా తరగతులకు ప్రారంభానికి ముందు మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వేముల దీప్తిని ఐ ఏ ఎల్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ఉదయ భాస్కర్, సహాయ కార్యదర్శి పి.పట్టాభి,సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరావు, ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ లతీఫ్ ఓరుగంటి శేషగిరిరావు,కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భాగం మాధవరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు పారుపల్లి అమర్ చంద్, రాష్ట్ర నాయకులు కోటం రాజు మునిగడప వెంకటేశ్వర్లు ఖమ్మం బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శాంత కుమారి ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు తెల్లప్రోలు వెంకటరావు కావూరి రమేష్ షేక్ ఇమావళి నెల్లూరి రవికుమార్ గంధం శ్రీనివాసరావు మహిళా కార్యదర్శులు షేక్ నస్రీన్ అరుణ మధిర బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోజెండ్ల పుల్లారావు,జింకల రమేష్ ఐఏఎల్ ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ ఈ సతీష్ కార్యవర్గసభ్యులు తోట రామాంజనేయులు,ఉప్పిశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.








# డ్రీమ్ సీడర్ నాటుతో రైతుకు ఎంతో మేలు

ప్రజా గొంతుక న్యూస్. 05. 07. 2025. .

ఎనిమిది వెయ్యిలు నుండి పదివేల వరకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది వ్యవసాయ అధికారిని ఝాన్సీ మెదక్ జిల్లావెల్దుర్తి గ్రామంలో రైతు నర్సింలు పొలంలో నీ ఐదేకరాలలో డ్రం సీడర్ ద్వారా వరి విత్తనం నాటడం జరిగిందని. దీనికోసం ఎకరానికి 12 కిలోల నుంచి 16 కిలోల వరకు వడ్లు అవసరం ఉంటాయని. వరి విత్తనాన్ని రెండు రోజులు నానబెట్టిన తర్వాత ముక్కు పలికిన వరి విత్తనాలను డ్రీమ్ సీడర్ లో ఉపయోగిస్తారు. ఈ పద్ధతి ద్వారా మనకు ఎనమిది వేల రూపాయలు నుండి పదివేల రూపాయలు వరకు కూలీల ఖర్చు ఆదా చేయవచ్చని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ చెప్పారు. ఈ పద్ధతి ద్వారా అధిక దిగుబడి సమయం కూడా ఆదా అవుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఝాన్సీ, ఏఈఓ లు మజీద్ అలీ, వందన, ఉత్తమ్ కుమార్, సాయి కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.




# పశు వైద్యశాలకు ఫ్రిడ్జ్ అందజేసిన ప్రేమ్ కుమార్ గౌడ్

కొండారెడ్డిపల్లి గ్రామ పశువైద్యశాలకు ఫ్రీడ్జ్ అందజేసిన యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు.. ప్రేమ్ కుమార్ గౌడ్.పశువులకు ఇచ్చే మందులు నిల్వ ఉంచేందుకు డాక్టర్ రాజు అడగడం తో ప్రేమ్ కుమార్ గౌడ్ హాస్పటల్ కు ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు మల్లయ్య , దశరథ్ , మహ్మద్ , కర్నేకోట నరేష్ , ఖాజ పాషా , ఊరడి శ్రీనివాస్ ,మంద కుమార్ ,చాకలి సత్యం ,సాబేర్ ,అరవింద్ , మాధవులు , శ్రీశైలం , అసిఫ్ ఉన్నారు

# రంగ రంగ వైభవంగా జగన్నాథ రథయాత్ర,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 5,








రామచంద్రపురం మండల్ తెల్లాపురం మున్సిపాలిటీ పరిధిలోని న్యూ ఎమ్మెల్యే ఎం ఐ జి పేస్టు లో జగన్నాథ రథయాత్ర నిర్వహించారు, రథయాత్రకు ముఖ్య అతిథిగా బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈ కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి రథయాత్రను ప్రారంభించారు, రథయాత్ర సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు,రథయాత్ర హనుమాన్ టెంపుల్ నుండి ఎంఏజీ వీధుల గుండా గాయత్రి టెంపుల్ వరకు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి యొక్క కీర్తనలు చేస్తూ భక్తి పారవర్షంలో మునిగి తేలియాడారు అని నిర్వాహకులు తెలిపారు, ఇందులో తెల్లాపురం ఎక్స్ మున్సిపల్ కౌన్సిలర్ బాబ్జి, ఎక్స్ కౌన్సిలర్ లచ్చిరాం, ఎక్స్ కౌన్సిలర్ రాజు, సురేష్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, వెల్డింగ్ శీను, ప్రసాద్, శ్రీకాంత్, యువ కిషోర్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారని వారికి స్వామి వారి యొక్క ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని కార్యనిర్వాహకులు తెలిపారు,

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అసెంబ్లీలో చర్చకు రాకుంటే

# ఇక అసెంబ్లీకి ఎందుకు....?

ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి చర్చ కోసం అసెంబ్లీకి రమ్మంటే కేటీఆర్ మాత్రం ప్రెస్ క్లబ్ కు రమ్మంటున్నారని పీసీసీ ఉపాధ్యక్షులు,ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ కౌంటర్ ఇచ్చారు.అసెంబ్లీ పెట్టాలని ఎక్కడైనా ప్రతిపక్ష నేత కోరుతారు. కానీ తెలంగాణలో మాత్రం పరిస్థితి రివర్స్‌లో ఉందని అన్నారు. అసెంబ్లీలో చర్చకు రాకుంటే ఇక అసెంబ్లీ ఎందుకు...? ప్రజలు ఓట్లేసి బీఆర్ఎస్ ను గెలిపించడం ఎందుకు అని ప్రశ్నించారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మాత్రం ప్రెస్ క్లబ్ కు రమ్మంటున్నారని పీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.కేటీఆర్, హరీష్ సెకండ్ బెంచ్ లీడర్లని కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య సెకండ్ బెంచ్ లీడర్స్ ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ సభకు రావాలని రేవంత్ రెడ్డి బొట్టుపెట్టి పిలుస్తుంటే ఎందుకు రావడం లేదని నిలదీశారు. కేటీఆర్ ఈ కల్లిబొల్లి మాటలు వదిలేయాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో మాకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ప్రజా సమస్యలపై మాట్లాడితే మా ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారని గుర్తు చేశారు.నీటి దొంగలను మీరెందుకు పిలిచారు.?ఉద్యమ సమయంలో ఆంధ్ర ప్రజలను పొడుస్తానన్న బీఆర్ఎస్సే అధికారంలోకి వచ్చాక వారి కాళ్లకు ముళ్లు గుచ్చుకుంటే పంటితో తీస్తామన్న సంగతి మర్చిపోవద్దని మాత్రం ప్రెస్ క్లబ్ కు రమ్మంటున్నారని పీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ దుయ్యబట్టారు. గతంలో కేసీఆర్ కుటుంబం ఆంధ్ర ప్రజలను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతూ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్ ప్లేట్ ఫిరాయించింది. తెలంగాణ నీళ్లు తరలించుకుపోయిన నీటి దొంగలను కేసీఆర్ ఎందుకు తన నివాసానికి పిలిచి భోజనం పెట్టారని ప్రశ్నించారు. మీరు ఇక్కడ కోడి పులుసు తినిపిస్తే వాళ్లు మీకు చేపల పులుసు తినిపించారు. మీ పులుసుల కథ బాగానే ఉందని.. మధ్యలో తెలంగాణ ప్రజలు ఎలా కనిపిస్తున్నారని ప్రశ్నించారు. మీరు పులుసులు తినుడు కరెక్టే మళ్లీ నీళ్ల పంచాయితీ పెట్టుడు కరెక్టే మధ్యలో మాపై నిందలు వేసుడు ఏందని మండిపడ్డారు. మీ చేష్టలకు మా ముఖ్యమంత్రి తిడితే మళ్లీ తిట్టారని మమ్మల్నే అంటారని అంటున్నారని మాత్రం ప్రెస్ క్లబ్ కు రమ్మంటున్నారని పీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా కాంగ్రెస్ వాళ్లకు ఆ జ్ఞానం ఉంది. పిల్లులు మీకు ఆ జ్ఞానం లేకపోవచ్చు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఓ జాతీయ పార్టీలో ముఖ్యమంత్రి. మాది ఢిల్లీ పార్టీ అయితే మీది గల్లీ పార్టీ ఇది గుర్తుంచుకోవాలన్నారు. మాకు పరిపాలనపై అనుభవం ఉందని నాడు ఉద్యమకారులపై ఒక్క బుల్లెట్ తగలకూడదని సోనియా గాంధీ డైరెక్షన్ ఇచ్చారని దాంతో ఎక్కడా ఉద్యమకారులను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు.



## నీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రత్ననగర్ లో దాదాపు 400 ఇండ్లు మున్సిపాలిటీ ఆఫీసుకు 300 గజాలు దూరం బస్టాండ్ కు 500 గజాలు దూరం చౌటుప్పల్ కు నడిబోడు లాంటిది.కానీ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల నుండి దాదాపు జూన్ వరకు తీవ్ర నీటి సమస్య ఉంటుంది.ప్రభుత్వ వారు ప్రతి ఇంటికి ట్రాక్టర్ల ద్వారా వారానికి రెండుసార్లు చొప్పున నీరు పోసి గొంతు తడుపుతున్నారు.మిగతా అవసరాలకు కాలనివాసులు కొనక తప్పదు ఇది ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న సమస్య.మిషన్ భగీరథ వారు పైపులైను వేసి ట్రైల్ రన్ చేశారు.కానీ సప్లై మార్చారు ఈ సమస్యను శాశ్వతంగా ఇటు పాలకవర్గం అటు ప్రభుత్వం తొలగించలేకపోయింది.మేము చెల్లించాల్సిన ప్రతిపన్ను తప్పదు రత్నా నగర్ కు ఏ ప్రాంతాల్లో నైనా ఒక ట్యాంకును నిర్మించి నీటి సమస్యను శాశ్వతంగా తీర్చగలరని మా యొక్క మనవి ఏం యాదయ్య కె శ్రీనివాసులు ఏ నాగరాజు సుదర్శన్ రత్నానగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సుల్తానాబాద్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో పట్టణ కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఎం సంప్రీత్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్,జి హర్షవర్ధన్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్, 600 మీటర్లలో గోల్డ్ మెడల్, ఎస్ గగన్ 60 మీటర్లలో సిల్వర్ మెడల్,లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిధంగా 14 సంవత్సరాల బాలికల విభాగంలో శ్రీనిధి 60 మీటర్లలో సిల్వర్ మెడల్,600 మీటర్ బ్రాంచ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 6వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌రోడ్‌విస్తరణ పనుల్లో బయటపడినఈదమ్మతల్లివిగ్రహం

గ్రామస్తుల హర్షం మధ్య తాత్కాలికంగా ప్రతిష్టించబడిన అమ్మవారి విగ్రహంప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-





అమ్రాబాద్ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న సందర్భంలో, అమ్రాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి చివర వద్ద తవ్వకాలలో ఒక పాత విగ్రహం బయటపడింది. గ్రామస్థులు, పెద్దల చెబుబడి ప్రకారం అది ఈదమ్మ తల్లి విగ్రహమని గుర్తించగా, ఇదే ప్రదేశంలో పురాతన దేవాలయం ఉన్నట్లు వారు భావిస్తున్నారు. విగ్రహం బయటపడిన వెంటనే గ్రామస్థులు మరియు హిందూ బంధువులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకొని అమ్మవారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రస్తుతానికి విగ్రహాన్ని తాత్కాలిక మండపంలో ఏర్పాటు చేశారు. గ్రామస్థులు రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యే వెంటనే అదే స్థలంలో శాశ్వతంగా ఈదమ్మ తల్లి దేవాలయం నిర్మించాలని అధికారులను కోరుతున్నారు. రోడ్డు విస్తరణ అధికారులు గ్రామస్థుల భావోద్వేగాన్ని గౌరవిస్తూ ప్రతిస్పందన చూపే అవకాశముంది.

## నేడు కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి చెన్నూర్‌నియోజకవర్గం పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా ఆదివారంఉ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి చెన్ను నియోజకవర్గం లోని :కోటపల్లి లో పౌరసరఫరా గోదాంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉదయం 10 గంటలకు ప్రొసీడింగ్స్ అందజేయనున్నారు తరువాత ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఓఆర్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయనున్నారుమ:12.గం.చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయనున్నారు తరువాత మ:12.30.చెన్నూర్ లో బస్టాండ్ లో మంత్రి 5 నూతన బస్సులను ప్రారంభోత్సవం చేయనున్నారు తిరిగి సా:4.గం. గోదావరిఖని లోని ఆర్కె గార్డెన్లో సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొంటారు



## సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి - తహశీల్దార్ పి. శ్రీనివాస్.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్,

ఎన్నికల విధులను సమర్థవంతగా నిర్వర్తించాలని తహశీల్దార్ పి.శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బీఎల్ఏ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఒత్తిడికి లోనూ కావొద్దన్నారు. బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ కార్డును పరిశీంచాలన్నారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్లు బాలు,దేవేందర్ ఎన్నికల పత్రాలపై బీఎల్ఎలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్,ఆర్ ఐ లు నజీర్,హకీం,జూనియర్ అసిస్టెంట్లు గోవర్ధన్, సందీప్,రామకృష్ణ, యాదగిరి, రాంరెడ్డి, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట డివిజన్లోపలువురునిపరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక జగద్గిరిగుట్ట





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ లోని పలువురిని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించి ఓదారుస్తూ తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ మనోధైర్యాన్ని తెలియజేశారు.అంజయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీవాసవి కన్యకపరమేశ్వరి దేవస్థానం చైర్మన్ నేతి శంకర్ గుప్తా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని వారి నివాసంలో కోలుకుంటుండగా శనివారం ఉదయం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారి నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా నేతి శంకర్ గుప్తా త్వరగా కోలుకొని ప్రజా సేవలో తిరిగి ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు.గజ్జి ఉపేందర్ గుప్తా కుమారుడు గజ్జి సాయి గత నెల 7వ తేదీన ఇంట్లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కు గురై మృతిచెందారు. ఈ సందర్భంగా శనివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మృతుడు గజ్జి సాయి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీవెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు,వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ఫౌండర్ చైర్మన్ రేగూరి ప్రవీణ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు యాదె నరేందర్ గుప్తా, అంగడి సత్యనారాయణ, పులిగిల్ల నర్సింహులు, జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 06 జూలై 2025



## అడిషనల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన...

హెూలీయ దాసరి జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ,- ఉప్పు అంజి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 5 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా జాయింట్ కలెక్టర్గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ కి గ్రేడ్ వన్ ప్రమోషన్ వచ్చిన సందర్భంగా బొకేన చాలువతో సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన హెూలియా దాసరి సంఘం సభ్యులు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హెూలియ దాసరి గద్వాల జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి, జిల్లా కోశాధికారి ఉప్పు వీరన్న , జిల్లా గౌరవ అధ్యక్షులు శేనంశెట్టి కృష్ణజిల్లా ఉపాధ్యక్షులు మద్ది ఆంజనేయులు, అత్తరు ఆంజనేయులు, ఉప్పు జమ్మన్న టౌన్ అధ్యక్షుడు ప్రవీణ్, కోశాధికారి శేనంశెట్టి ఆంజనేయులు. ఉపాధ్యక్షులు ఆకుల వెంకటేష్ఐజ మండలం అధ్యక్షులు మద్ది బీసన్న కొండన్న ఉప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా నడిపే ఆర్ఎంపీ పి.ఎం.పి క్లినిక్ లపైచర్యలు తీసుకోవాలి

**రామడుగు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి**

**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్**




రామకృష్ణపూర్ సిపిఐ పార్టీ కార్యాలయం నిర్వహించిన ప్రెస్ మీట్ లో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సీపీఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ లు మాట్లాడుతూ పట్టణం లోని ఆర్ ఎంపీ డాక్టర్ లు హద్దు అదుపు లేకుండా స్వంతగా పరీక్షలు నిర్వహిస్తూ ఇష్టారీతిన వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు దీనికి తోడూ జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన వారు ఇష్టారీతిన వైద్యం చేస్తూ వారికి నచ్చినా పద్ధతిలో వారు వారు లేకుంటే వారి వద్ద వున్న అటెండర్స్ కూడా వైద్యం చేస్తున్నారు అన్నారు నిన్న అనగా శుక్రవారం రోజూ గొల్లపల్లి శ్రీనాథ చారి అనే రామ కృష్ణ పూర్ కాకతీయ కాలనీకి చెందిన వ్యక్తి భగత్ సింగ్ నగర్ కు చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత కొద్దీ సేపటికి మరణించటం జరిగినది అని కుటుంబ సభ్యులు రామ కృష్ణ పూర్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది అయిన అతని మీద పిర్యాదు చేసిన ఎలాంటి కేసు నమోదు కాలేదు అని తెలిసింది పోలీసులు వారు ఇప్పటికైన కేసు నమోదు చేసి ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అని కోరారు దీని మీద తెలంగాణ మెడికల్ అధికారులకు పిర్యాదు చేయడం జరుగుతుంది అని ఆర్ ఎంపీ డాక్టర్ తో పాటు మెడికల్ షాప్ పైన కూడా పిర్యాదు చేయడం జరుగుతుంది అని మెడికల్ షాప్ వాళ్ళు కూడా ఫార్మసీ సర్టికేట్ ఉన్న వారు కాకుండా వేరే వారు ఉండి షాప్ లు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.ఒక పక్క బాధితుడు మరణించి దుఃఖం లో ఉంటే బాధితుల పక్షాన నిలబడవలసిన కొంత మంది నాయకులు ఆర్.ఎం.పి పక్షాన నిలబడి అతనికి మద్దతు ఇస్తూ 2లక్షలకు సెటిల్ మెంట్ చేసి కేసు నమోదు కాకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది ఇంత దారుణంగా ఒక పక్క కుటుంబ దుఃఖం లో ఉంటే ప్రాణానికి 2లక్షల విలువ కట్టడం అనేది చాలా దురదృష్ట కరము ఇప్పటికైన పోలీసులు వైద్య అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలబడి న్యాయం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, మిట్ట పెల్లి ఫౌల్ ,మామిడి గోపి ,సీపీఐ నాయకులు పోలవేని చందర్, ఎగుడ మొండి తదితరులు పాల్గోన్నారు




## బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్


మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో జులై 6, ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు135 గ్రామాలు 37 అసెంబ్లీల, నుండి 540 మందితో, బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు నాగోల్ లోని, మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయం లో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన నిర్వహించలని నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి,రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో జూన్ 15 న మాస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ యువకులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోద మల్లికార్జున్ గౌడ్ తెలపడం జరిగింది.



## ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై:05

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియాలో ప్రభుత్వాసుపత్రిని ఐద్వా ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి మాట్లాడుతూహాస్పిటల్ లో ఆశా వర్కర్లు ఏ ఎన్ ఎంలు బాగానే వస్తున్నారని పేషెంట్లు రోజుకు 90నుంచి 100 మంది దాకా వస్తున్నారని బాలింతలో నెలలో ఫస్ట్ శుక్రవారం నాడు వంద మందికి పైగా చెకప్లకు వస్తారని చెప్పారు, ఆశా వర్కర్లు డాక్టర్లు ఉన్నారని చెప్పారు మామూలుగా వచ్చేపేషెంట్లని చూస్తున్నారు కానీ పాము కాటుకు వచ్చే పేషెంట్లని నల్గొండ హాస్పిటల్ కి పంపిస్తున్నారు. బాలింతలను మూడుసార్లు చెక్ అప్ చేస్తున్నారు కానీ స్కానింగ్ సెంటర్ లేదు వారిని కూడా నల్గొండ హాస్పిటల్ కి పంపిస్తున్నారు. నార్మల్ డెలివరీలు చేస్తున్నారు కానీ సిజరింగ్ చేయడ%శీ%లేదు.చూపించుకున్న మందులకి కొరత లేదు హాస్పిటల్లో ,కాబట్టి వెంటనే చూపించుకున్న పేషెంట్స్ అందరికీ సరైన మందులు ఇవ్వాలని వారందరికీ సరైన సదుపాయం కల్పించాలని సిజరింగ్ చేయడానికి కూడా డాక్టర్లు చూసుకోవాలని స్కానింగ్ సెంటర్ కూడా పెట్టాలని ఐద్వా డిమాండ్ చేయడం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో అనుముల మండల కార్యదర్శి కారంపూడి ధనలక్ష్మి.పార్వతమ్మ సుశీల సుజాత తదితరులు పాల్గొన్నారు



## ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని మాత్రం వీడ వద్దని లోకానికి చాటిన మహా గురువు జగన్నాథుడు బీ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 05 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్లలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ ముఖ్య అతిథిలుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ, హరేరామ్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత ద్వారా ప్రజలకు తెలియజేస్తూ సన్మార్గాన్ని చూపిన గురువు జగన్నాథుడని అన్నారు. కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోంది అన్నిఅన్నారు..ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు.ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు అన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రజా ప్రతినిధులు, భక్తులు, మహిళలు, చిన్నారులు,స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ కేపారశాలన సందర్శించిన మండల విద్యాధికారి కే. వెంకటేశ్వరరావు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 5 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బాపాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో సమావేశమై వసతులు, బోధన, స్వచ్ఛత, త్రాగునీరు గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఎస్.ఓ పద్మావతి మేడం, సిఆర్పి శివరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు కు రవికుమార్యాదవ్శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 05 (ప్రజాగొంతుక) :



భారతీయ జనతా పార్టీ రథసారథి రామచంద్ర రావు నూతనంగా అధ్యక్షులుగా నియమితులై ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా నాంపల్లి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్, రవికుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## “చనిపోయినవాడిని మరిచారు చంపినవాడిని కాపాడుతున్నారు!”

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం శ్రీనాథ్ అనే యువకుడి మృతికి కారణమైన ఆర్ఎంపీ డాక్టర్ ను రక్షించేందుకు కొందరు నాయకులు తెగబడుతున్నారు.ఇది వైద్యం కాదు హత్య!అయినా ఆ హత్యను సెటిల్మెంట్గా మార్చే ప్రయత్నం జరుగుతోంది. వైద్య డిగ్రీలు లేవు మరి నకిలీ వైద్యుని నమ్ముకుని ఓ కుటుంబం ఎండి పోయిందా?బాధితులకు అండగా ఉండాల్సిన నాయకులు ఎందుకు ఆర్ఎంపీకి వద్దకు పరుగులు పెడుతున్నారు?నాయకుల నోటి నుండి “న్యాయం” అనే పదం మాయమైంది“సెటిల్మెంట్” అనే పదం మిగిలింది! చనిపోయినోడికి 2 లక్షలు..సెటిల్మెంట్ చేసిన నాయకులకు 3 లక్షలు..ఇది న్యాయమా..?ఇది రామకృష్ణాపూర్ నాయకుల న్యాయస్థానం తీర్పు..!మానవ జీవానికి ధర కట్టే అధికారం ఎవరిచ్చారు..?రౌడీ డాక్టర్కి రక్షణ.. బాధిత కుటుంబానికి అన్యాయం..!ఇది న్యాయం కాదు..నాయక నాటకం!. ఇది న్యాయ వ్యవస్థను లాభాదాయకరమైన సెటిల్మెంట్ కేంద్రమా ప్రత్యేక ప్రైవేట్ న్యాయస్థానం ప్రాంతం పేరు రామకృష్ణాపూర్ అవుతున్నదా






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

గా చైతన్యం కావాలి,సామూహంగా ఏకం కావాలి,ఎమ్మార్పీఎఫ్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు.

గువ్వలదిన్నె జంబయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జీ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 5 (ప్రజా గొంతుక):



ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్యమాదిగ అన్నారు.జంబయ్య మాట్లాడుతూ..మంద కృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు.ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మందకృష్ణమాదిగఅందించారు.అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు.అందులో భాగంగా ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు,రేషన్ బియ్యం పెంపు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు.అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతన్యమై మందకృష్ణ మాదిగ గారినేతృత్వంలోమహజనులుగా ఏకం మై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలనిపిలుపునిచ్చారు.



# కైదమ్మ కుంట చెరువును సుందరశోభితవనంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 05 (ప్రజాగొంతుక) :

కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ తో దశ దిశ మారునని, చెరువును సుజల జలం తో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలొ భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను ఇరిగేషన్, రెవెన్యూ, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.చెరువు లో మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ ప్రత్యేకంగా యుజిడి పైప్ లైన్ నిర్మాణము చేపడుతున్నాం అని , దీని ద్వారా మురుగు నీరు మళ్లింపు ప్రక్రియ చేపట్టి చెరువు లో ఎటువంటి కలుషిత నీరు కలవకుండా స్వచ్ఛమైన సుజల మంచి నీరు చెరువులో చేరేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ,పనులు త్వరితగతిన చేపట్టి త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు %ఎఆవవ% నళిని, ఏఈ పావని, రెవెన్యూ అధికారులు సర్వేయర్ జగదీష్, జలమండలి మేనేజర్ శ్రీహరి సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు...పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 05 (ప్రజాగొంతుక) :




చందానగర్ డివిజన్ పరిధిలోని %భాజీ=% స్టేడియంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బ మల్లేశం గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సీనియర్ నాయకులు గజ్జల యోగ నంద్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయంగా రక్తదాన శిబిరాలను డాక్టర్ బాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా,పబ్బ మల్లేష్ గుప్త, గంప సత్యనారాయణ గుప్త, దారం లక్ష్మయ్య గుప్త ,చిన్నం సత్యనారాయణ, కట్ట రవి గుప్తా, కంచర్ల వెంకటేష్ గుప్త, ఉట్కూరి శ్రీనివాస్ గుప్త ,గౌరీ శంకర్ గుప్త, ముత్యాల శ్రీనివాస్ గుప్త , పబ్బ శ్రీనివాస్ గుప్త సంపత్ గుప్త ,మురళి గుప్త, జయకృష్ణ గుప్త, ఐత భాస్కర్, గుప్త, కోటేశ్వర రావు గుప్త , పచ్చిపులుసు శ్రీనివాస్ గుప్త, పృధ్వీ గుప్త, మల్లికార్జున్ గుప్త,కే వి గుప్త, నటరాజు గుప్త, సాయి బాబా గుప్త, మారం వెంకట్ గుప్త , ప్రభాకర్ గుప్త , జయకిశోర్ గుప్త, ఏంఎస్ శ్రీధర్ గుప్త ,రాచూరి కృష్ణ ,.వినీత్ గుప్త ,. గాయత్రి , లలిత , హెల్త్ క్యాంప్ కి హకరించిన డా,క్టర్స్ బాండారి హాస్పిటల్స్ డా. శుశ్రుత .డా. %భూా% రాహుల్ .డా.ఎన్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం - జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

ప్రోటోకాల్ విరుద్ధంగా పాల్గొనడం సరైన పద్ధతి కాదు - బాద్యులైన అధికారుల పై పిర్యాదు చేస్తాను - జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజాగొంతుక ప్రతినిది// (ఏలూరి, బాలకృష్ణ) జులై::05




జనగామ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా నిర్వహించడం చాలా దురదృష్టకరమని ఎమ్మెల్యే లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలతో వేదికను నింపి అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం తీవ్రంగా నిరసిస్తున్నాని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు, అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే లేకుండా కార్యక్రమం నిర్వహించకూడదని అన్నారు,ఒక నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే లేకుండా జరగకూడదని, ప్రోటోకాల్ విరుద్ధంగా ఎంపీ వచ్చి చేయడం సరైన పద్ధతి కాదని, ఇందుకు కారణమైన అధికారులపైపిర్యాదు చేస్తానని అన్నారు, ఇందిరమ్మ ఇళ్ల గురించి అర్హులైన వారికి కాకుండా ఇల్లు ఉన్న వారికి అనర్హులకు ఇచ్చారని కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడడాన్ని మీడియా మొత్తం చూపించిందని అన్నారు,ఎంపీ అసభ్యంగా మాట్లాడిన వాఖ్యలను జనగామ ప్రజానీకం తీవ్రంగా ఖండిస్తుంది,జనగామ నియోజకవర్గంలో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి చాలా అసభ్యం గా మాట్లాడుతూ ఒక ఎన్నికైన ప్రజాప్రతినిధిగా కాకుండా ఏ మాత్రం రాజకీయ పరిజ్ఞానం లేని ఒక అవివేకిగా అహంకారంతో భూతులు మాట్లాడారని, విమర్శ చేయడానికి ఏ జర్నలిస్ట్ మిత్రుడిని రాసి ఇవ్వ మని అంటే రాసి ఇస్తాడని, భాష తెలియదు భావం అంతకంటే తెలియదని, రాజకీయంగా భూతులు మాట్లాడడం తెలుసని అన్నారు పల్లా, ఇటువంటి కాంగ్రెస్ నాయకులు మొన్న జరిగిన మిస్ ఇండియా పోటీల్లో కూడా ఇదే విధం గా ప్రవర్తన భాషతో కించ పరచడాన్ని ఆ పోటీలను అబాస పాలు చేయడాన్ని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని అన్నారు, మిస్ ఇండియా నిర్వ హణ అబాస పాలు కావడానికి ఇటువంటి కాంగ్రెస్ నాయకులే కారణమని, ఆయన మాట్లాడిన వాఖ్యలను విన్న జనగామ ప్రజలు ముఖ్యంగా మహిళలు ఇటువంటి వ్యక్తిని ఎంపీగా ఎన్నుకున్నామా అని చింతిస్తున్నారని అన్నారు, సభ్య సమాజం తలదించుకునేలా వారు మాట్లాడిన బూతు పంచాంగాన్ని జనగామ నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా మహిళలు అందరూ మూకుమ్మడిగా తీవ్రంగా ఖండిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# రైస్ మిల్ నుండి వెలువడే డస్ట్ కు జమ్మికుంటకు పోయే ప్రయాణికులకు ప్రమాదకరం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్



ఈరోజు సైదాబాద్ గ్రామ చివారులో ఉన్నటువంటి రైస్ మిల్ లో నుండి వెలుపడే వెనుక మరియు డస్ట్ తో నిత్యం రవాణాగా ఉండే సైదాబాద్ నుండి జమ్మికుంట కి మరియు జమ్మికుంట నుండి కోరపెల్లికి వెళ్లే రవాణాదారులకి డస్ట్ కంట్లో పడడం మరియు రాత్రి వేళల్లో కంట్లో డస్ట్ పడడం వల్ల ప్రమాదాలకి గురవుతున్నారు కంటి సమస్యలకి మరియు డస్ట్ వల్ల వచ్చే శ్వాస సమస్యలకి గురవుతున్నారని పై తెలిపిన రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, సైదాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాగర్ల మహేష్ మరియు ముస్కే శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న 100 రోజుల కార్యక్రమం

ఒక మార్పు అభివృద్ధికి మలుపుప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ పలు వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ పనులను మరియు డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు.మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పలువార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త గురించి అవగాహన కల్పించారు.మరియు 23వ వార్డులో మిషన్ భగీరథ వాటర్ లో క్లోరినేషన్ లెవెల్స్ పరిశీలించి మరియు మురికి కాలువలను శుభ్రం చేస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డి.ఈ సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,అశోక్, పర్యవేక్షణ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రాజేంద్రనగర్‌లోసీఎం పర్యటన

హరితహారం, వనమహోత్సవానికి రేవంత్ రెడ్డిపార్టీ శ్రేణులు భారీగా పాల్గొనాలి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు రాజేంద్రనగర్, జూలై 5 (ప్రజా గొంతుక):




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈరోజు (జూలై 6, ఆదివారం) ఉదయం 10:30 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్‌లో జరగనున్న హరితహారం, వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చాడు.మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ జడ్పిటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పీఎసీసీ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, పార్టీ పదాధికారులు, సీనియర్ నాయకులు, మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు అందరూ నిర్దేశిత సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాడు.సమయపాలన పాటిస్తూ, ఉదయం 10:30కి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అందరూ చేరాలని స్పష్టం చేశాడు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 06 జూలై 2025

# నూతన వస్త్రా ఫల పుష్పాలంకరణ

## కార్యక్రమంలో పాల్గొన - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి (డి కుమార్)



నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన బీజేపీ యువమోర్చ మండల నాయకులు తిమ్మాపురం శివ అన్నగారు వర్నె యువరాజు – మమత దంపతుల కుమార్తె వర్షిణి కి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు ,మండల కార్యదర్శి మగ్రి నాగరాజు ,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు ,పెరుమాండ్ల కోటి ,మురికి మనోహర్ ,వల్లే పార్వతలు ,మహిళా మోర్చా నాయకులు జంగిలి పద్మ ,నందిగామ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# క్షత్రియ సమాజ్ సంఘ

## అభివృద్ధి కి కృషి

ఘనంగా క్షత్రియ సమాజ్ ప్రమాణ స్వీకారం వేడుక
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల(ఇంద్రాల హరీష్)

స్థానిక పట్టణంలోని సోమవంశ సహసర్జన క్షత్రియ సమాజ్ ( పట్కారి ) సంఘు కార్యాలయంలో నూతన సభ్యుల ప్రమాణం స్వీకారం ఘనంగా నిర్వహించారు. కాగా సోమ వంశ సహసర్జన క్షత్రియ సమాజ్ సంఘం అధ్యక్షుడిగా ధోండి నందలాల్,ప్రధాన కార్యదర్శి గా శికారి గోపికృష్ణ కోశాధికారిగా జమన్ జ్యోతి రాజేంద్రప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సంద ర్భంగా ఎన్నికైన నూతన సభ్యులకు సంఘ సభ్యులు శాలువతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు.అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కి మీ అందరి సహాయ సహకారాలతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు శికారి విశ్వనాథం శికారి విజయ్, గంటెడి శ్రీనివాస్ జమన్ జ్యోతి శ్రీనివాస్ బచ్చావల సంజీవ్ బదాం పురుషోత్తం,చావ్ల లక్ష్మీనారా యణ,బచ్చవాల కిషన్,గంగా మోహన్ బచ్చవాల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు .

# ఆలయం వద్ద

## దుకాణాల వేలంపాట

ప్రజా గొంతుక ( హత్నూర జులై 05 )




హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి గ్రామంలో గల శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ దేవాలయం వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామస్తులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ వేలం పాటకు దేవాదాయ శాఖ ,ఇన్స్పెక్టర్ రంగారావు, శ్రీనివాస్,తహసీల్దార్ పర్వీన్ షేక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు ఈ వేలంపాటలో కొబ్బరికాయలు హక్కును నిరంజన్ 9. లక్షల7000 రూపాయలకు దక్కించుకున్నారు లడ్డు ప్రసాదం 5 లక్షల 14 వేలకు వంశీ కు దక్కగా, ఒడి బియ్యం, అమ్మవారి చీరలు, 2 లక్షల70 వేల రూపాయలు ఆశన్న గౌడ్ దక్కింది, మొక్కు బట్టలు, రెండు లక్షల ఒక్క 1000 రూపాయలు నవీన్ కుమార్ దక్కగా, కొబ్బరి, వక్కలు 50వేల రూపాయలకు పోచయ్యకు అవకాశం దక్కినట్లు వారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ తల్లి దేవాలయం వద్ద వేలంపాటల మొత్తం 20 లక్షల 7000 రూపాయలు, ఆలయానికి ఆదాయం వచ్చిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఇఓ దేవనా దం,ఆలయ చైర్మన్ మల్లాగౌడ్,సిబ్బంది వెంకట్ రెడ్డి,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# పి టి ఏ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కందగట్ల ఫ్యామిలీ

గండీడ్ జులై 5 ప్రజా గొంతుక న్యూస్







మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం హాస్టల్లో పి టి ఏ ఆధ్వర్యంలో కందగట్ల వరప్రసాద్ ఫ్యామిలీ విద్యార్థులకు సరిపడా బంకర్ బెడ్లు పరుపులు దుప్పట్లు 20 కుర్చీలు 10 టేబుల్ లు మరియు ఆన్లైన్ ట్యూషన్ చెప్పడానికి 65 ఇంచెస్ టీవీ ప్రారంభించారుఈరోజు ప్రసాద్ మామగారైన తాటికొండ సుదర్శన్ 75 వ జన్మదిన వేడుకలు వారి కుటుంబ సభ్యులు విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వారి అమ్మానాన్న అత్తమ్మ వదిన మరదలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు కల్పించిన ఈ వసతులు మంచి స్థాయిలోకి రావాలని ఆకాంక్షించారు వరప్రసాద్ గారి ఫ్యామిలీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ హరిశ్చందర్ రెడ్డి. ఎం ఈ ఓ జనార్ధన్,హాస్టల్ వార్డెన్ కృష్ణయ్య , కలందైరీ %డ% చెస్ కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, పి టి ఏ ప్రతినిధులు సాయి కమల్ శ్రీధర్, విద్యా వారధి ఇంచార్జ్ వి జనార్ధన్, ఉపాధ్యాయులు. కృష్ణయ్య, పిడి రాములు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. యొక్క సమావేశానికి విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. వారు మాట్లాడుతూ వైద్యులు తమ యొక్క అనుభవాలను రోగులపట్ల సేవాభావం వైద్య విధానం మొదలగు విషయాలను గ్రామీణ వైద్యులకు వివరించడం జరిగినది.గ్రామీణ వైద్యులకు అనుభవిద్యుల అనుభవాలను తెలుసుకోవడం నేర్చుకోవడం చాలా ముఖ్యమని అన్నారు.అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య జోనల్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి తమ యొక్క వైద్య అనుభవాలను గ్రామీణ వైద్యులకు వివరించి చెప్పడం జరిగింది.వారికి గ్రామీణ వైద్యుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా గ్రామీణ వైద్యులు గ్రామాలలో చేస్తున్నటువంటి ప్రథమ చికిత్స విధానం పట్ల అవగాహన పెంచుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా వర్షాలు పడేటువంటి వర్షా కాలం కాబట్టి ప్రజలందరినీ చైతన్యం చేయాలని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నదని వాటన్నిటిమీద ప్రజలను చైతన్యం చేయాలని కోరారు ఇంటి పరిసరాలను పరిశుభ్రతను గ్రామాలలో ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలని దోమలు ఈగల బారి నుండి క్రిమి కీటకాల బారి నుండి జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు ఈ యొక్క సమావేశంలో అనుభ వైద్యులు సూచనలు ప్రతి గ్రామీణ వైద్యులు సంతోషంగా తెలుసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుందర్ ప్రసాద్ తమ యొక్క అనుభవ విషయాలను తెలియజేసి గ్రామీణ వైద్యులను ఉత్తేజపరచడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పసుల యాదయ్య నిమ్మల యాదగిరి మండల ఉపాధ్యక్షులు మైలారం రాజు గట్టు మల్లేష్ రంగయ్య లింగాల వెంకటేష్ మంత్రి యాదగిరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు




## కోరుట్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి

# నీ మర్యాదపూర్వకం కలిసిన కాంగ్రెస్పార్టీమండల నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల (ఇంద్రాల హరీష్)

కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ గానూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవిని కోరుట్ల మండల కాంగ్రెస్ నాయకులు శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంతం రాజాం, మాజీ ఎంపీటీసీ చేపూరి క్రిష్ణరెడ్డి, పడాల లచ్చయ్య, బీసీ సెల్ అధ్యక్షులు లింబాద్రి, కోరుట్ల నియోజక వర్గ మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, ఉపాధ్యక్షులు చిట్యాల సందీప్,భూమయ్య, దాసరి రాజేష్, మల్లారెడ్డి, మల్లేషం, తిరుపతి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు జి,జగదీష్ రెడ్డి

## గెలుపొందిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రీడాకారులకు బహుమతులు అందజేత





ప్రజా గొంతుక న్యూస్,(జులై 05)సూర్యాపేట: క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జి, జగదీశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శనివారం ఎస్ జి ఎం క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ తరహాలో ఇటీవల నిర్వహించిన సూర్యాపేట నియోజకవర్గ స్థాయి జేజేఆర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు అందజేసి మాట్లాడారు.ప్రథమ బహుమతి ఒక లక్ష రూపాయలు దాత సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ద్వితీయ బహుమతి 50 వేలు దాతలు మన అమ్మ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్, గొట్టిపర్తి శ్రీకాంత్, తృతీయ బహుమతి 30 వేల రూపాయలు దాత మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, గ్రౌండ్ స్పాన్సర్ దాత గుర్రం సత్యనారాయణ రెడ్డి లు దాతలు గా వ్యవహరించారు. ప్రథమ బహుమతి రాజేష్ జగదీష్ ఎలక్ట్రికల్స్, ద్వితీయ బహుమతి సీతారామ కన్వెన్షన్స్, తృతీయ బహుమతి ని సిటీ టాలెంట్ స్కూల్ కు క్రికెట్ క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. క్రికెట్ ప్రీమియర్ లీగ్ అల్పాహారం, భోజనం దాత గా బిఆర్ఎస్ యూత్ నాయకులు వెన్న రవితేజ రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పిటిసి జీడి భిక్షం, మన అమ్మ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్, గొట్టిపర్తి శ్రీకాంత్, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## శ్రీ వెంకటేశ్వర పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడుగా కోరె మల్లేశం



ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామ శ్రీ వెంకటేశ్వర పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మరియు నూతన అధ్యక్షున్ని శనివారం ఎన్నుకోవడం జరిగినది.నూతన అధ్యక్షునిగా కోరె మల్లేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన డైరెక్టర్లుగా బైరి కిషన్,గుజ్జుల సంపత్,బండ భాస్కర్,బండ సత్తయ్య,బంద్రు సత్తయ్య,బంద్రు సిద్ధులు,ఆత్మకూరి నరేందర్,దేవరబోయిన బాలకృష్ణ,బైరి శ్రీనివాస్,నిడిగొండ శంకర్ లను ఎన్నుకోవడం జరిగింది.

# రెండో విడత రోడ్లు ప్రారంభం ...



ప్రజా గొంతుక న్యూస్ /తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్/పెల్లిమెల్లి సురేష్ ...నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి నగర్ కాలనీలో గత ఆరు సంవత్సరాల నుంచి ప్రజల బాధలు పట్టించుకునే నాయకుడే కరువయ్యాడు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ 1వ డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, చొరవతో 250 మీటర్ల సిసి రోడ్డు సాంక్షన్ చేపించి రోడ్డు పనులకు ప్రారంభించడానికి కాలనీలో పలు రోడ్లని సమీక్షించిన నాయకులు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నవీన్ ,1వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్ ,బుగ్గారెడ్డి వంశీ, కృష్ణ చైతన్య, రాజసూర ,హరిబాబు,జగన్ రెడ్డి ,శ్రీధర్ అఖిల్,కిషోర్ ,నవీన్ , పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక /మల్యాల మల్యాల కేంద్రానికి చెందిన రుద్రవేణి రాకేష్ గత నెల 13న అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది ,అతనికి భార్య ఒక కూతురు ఉన్నారు.వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మిత్రులు యంగ్ రైసర్స్ యూత్ (పెద్దమ్మవాడ) సభ్యుల సహకారం తో సమకూర్చిన 17,000/- మరియు అలాగే మన నేస్తం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ మల్యాల మండలం వారు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను వారి భార్యకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసర గణేష్(ఆర్మీ),సంకర జయసూర్య,ఐతరవేణి మహేష్,అరెల్ల రంజిత్,గడుగు రఘు,అనురూధ్,రాగొల కుమార్, మ్యదారి లవన్,కొక్కుల వేణు,అరే సతీష్,గుర్రం బన్నీ,కాలికంటి వెంకటేష్,పొన్నం శివ,ముస్కేం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మంచిరెడ్డి పై కాంగ్రెస్ నాయకులు ఫైర్

**-మల్ రెడ్డి రంగారెడ్డి ని విమర్శించే స్థాయి మంచిరెడ్డిది కాదు**

**-నియోజకవర్గ అభివృద్ధి ని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై అవాకులు**

**-నోటికొచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోము ఖాబార్దార్.**

ప్రజా గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:



మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై చేసిన విమర్శల పై ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలకోసం పనిచేసే నాయకున్ని విమర్శించటం సరికాదన్నారు. 15 సంవత్సరాలుగా చేయని అభివృద్ధి 15 నెలలో చేస్తుంటే మంచిరెడ్డి కి కళ్ళు కనబడటం లేదా అని మండిపడ్డారు.

మంత్రి పదివికి అన్ని అర్హతలు ఉన్నాయి కాబట్టే మల్ రెడ్డికి మంత్రి పదవి కావాలని అడుగుతున్నారు, నీలాగా దొంగతనంగా ఓట్లు వేయుంచుకొని గెలవలేదు కదా, మల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం మంత్రి పదవి అడుగుతున్నారు. ఎవరికీ ఏ కష్టం వచ్చిన వెంటనే స్పందించే నాయకుడు మల్ రెడ్డి అని అన్నారు.

వందల కోట్ల (%ఎవీణూా%) హెచ్ఎండిఏ నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తున్నాడు.

లింగంపల్లి లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు ఇవ్వాలన్నదే ఎమ్మెల్యే గారి ఆలోచన, నిర్మించిన ఇండ్లలో డ్రైనేజి కానీ,ఎలక్ట్రిషన్ ఇవ్వలేదు అసంపూర్తిగా నిర్మించారు.. మల్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ పై ఆరా తీసి 30 లక్షల నిధులు కేటాయించారు. 30 లక్షలకు టెండర్ అయిపొయింది. అన్ని సదుపాయాలతో రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద వారికి డబుల్ బెడ్ రూమ్ లు కేటాయిస్తామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రకటించారు. నీకు చిత్తశుద్ధి ఉంటే ని హయాంలోనే ఎందుకు పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు, నియోజకవర్గం లో ఒక్కరికి అయినా డబుల్ బెడ్ రూమ్ వచ్చిందా, మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యమంత్రి తో కొట్లాడి నియోజకవర్గంకి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకొచ్చారు... రాష్ట్రంలో మరే నియోజకవర్గం కి 5000 ఇండ్లు కేటాయించలేదు, అది మల్ రెడ్డి రంగారెడ్డి పని తీరు, ప్రజలకు అందుబాటులో ఉండటం లేదంటూ అసత్యలు చెప్పటం కాదు.. నీకు వీలుంటే తొర్రూర్ క్యాంపు కార్యాలయం, ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ దగ్గరికి వచ్చి చూడు తెలుస్తుంది. ప్రజలను కలుస్తుండో లేదో...పేద వాడు తెల్ల చొక్కా వేస్తేనే భరించలేని నువ్వు పేదవారిని అక్కున చేర్చుకునే ఎమ్మెల్యే గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

నీ హయాంలో నీ అండదండలతో నీ అనుచెరులు, బినామీలు సృష్టించిన భూదాహం ప్రజలు ఇంక మరువలేదు మంచిరెడ్డి... నువ్వు ని కొడుకు ఇద్దరు నియోజకవర్గం లో అందినకాడికి దోచుకున్నారు...ఇంకో సారి మా మల్ రెడ్డి రంగారెడ్డి గారి గురించి మాట్లాడితే ఖబర్దార్ అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ జడ్పీటీసీ భూపతిగల్లా మహిపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, ఏదుల పాండురంగారెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, మంకాల దాసు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



### కంగ్టి ఎస్ఐ దుర్గారెడ్డి పర్యవేక్షణలో

## వాహనాల తీవ్ర తనిఖీలు

ప్రజా గొంతుక న్యూస్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పోలీసులు కర్ణాటక బార్డర్ అయిన వడ్గావు గ్రామం దగ్గర వాహనాలను శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను కంగ్టి పోలీస్ స్టేషన్ ఎస్ఐ దుర్గారెడ్డి గారి నేతృత్వంలో నిర్వహించారు.తనిఖీల సందర్భంగా, వాహనాలు ఆపి, ప్రయాణికుల అనుమానాస్పద వస్తువులు, వాహన పత్రాలు, బ్యాగులు పరిశీలించారు. ట్రక్కులు, బైక్‌లు, కార్లు వంటి వాహనాలు తనిఖీచేసారు. పోలీసులు రోడ్డుపై తనిఖీలు కొనసాగిస్తూ అనుమానాస్పద వ్యక్తులపై ప్రశ్నలతో తీవ్రతను పెంచారు.అధికారులు పేర్కొంటూ, "ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడేందుకు, అక్రమ రవాణా నిరోధించేందుకు ఈ తనిఖీలు జరుగుతున్నాయి" అని తెలిపారు.స్థానికులు ఈ చర్యలను స్వాగతిస్తూ, పోలీసులు తరచూ ఇటువంటి తనిఖీలు నిర్వహిస్తే ప్రజలకు భద్రతా భరోసా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.